


కాంగ్రెస్ అధికార దుర్వినియోగానికి పాల్పడుతోంది: కవిత

# PCW తెలుగు దినపత్రిక

PCW News Broadcasting PVT Ltd




అధికారం కోల్పోయినా కేటీఆర్‌కు అహంకారం తగ్గలే : మంత్రి పొన్నం ప్రభాకర్

Published from Hyderabad, circulated to:Hyderabad, Nalgonda, Khammam, Rangareddy, Sangareddy, Warangal, Mbnr, Kurnool, Kadapa, Amaravathi,Krishna

హైదరాబాద్ సంపుటి : 01 సంచిక - 26 ఎడిటర్: నయీంపాషా పేజీలు - 06 రూ - 03/- శుక్రవారం 26 జనవరి 2024




## ఓటు వేయకుంటే చనిపోతానని అభ్యర్థి చెప్పడం సరికాదు: గవర్నర్

**పిసిడబ్ల్యూ న్యూస్/హైదరాబాద్:** సాధారణ సౌరుడిని అసాధారణ శక్తిగా చేసేదే ఓటు హక్కు అని గవర్నర్ తమిళిసై సౌందర రాజన్ తెలిపారు. జెఎన్‌టియులో జాతీయ ఓటరు దినోత్సవ కార్యక్రమం జరిగింది. ఈ సందర్భంగా ఓట్ పుస్తకాన్ని గవర్నర్ తమిళిసై ఆవిష్కరించారు. యువతి అఖిలకు గుర్తింపు కార్డు అందించారు. ఈ సందర్భంగా గవర్నర్ మాట్లాడారు. ఎన్నికల సంఘం పోలింగ్ కేంద్రాల్లో మరిన్ని వసతులు కల్పించాలని, ఎన్నికల రోజు ఇచ్చే సెలవు ఓటు వేసేందుకు మాత్రమేనని, విహార యాత్రలకు వెళ్లేందుకు కాదన్నారు. ఓటు వేయడం మనందరి బాధ్యత, హక్కు అని ఆమె స్పష్టం చేశారు. రాష్ట్ర ఎన్నికల సంఘానికి అండగా ఉండడం తన బాధ్యత అని తమిళిసై స్పష్టం చేశారు. విదేశాలకు వెళ్లేందుకు వీసా కోసం లైన్‌లో ఉంటారని.. అలాగే ఓటు కోసం లైన్‌లో ఉండాలని సూచించారు. అభ్యర్థులను పూర్తిగా విశ్లేషించిన తరువాత ఓటు వేయాలని సలహా ఇచ్చారు. ఓటు వేయకుంటే చనిపోతానని ఓ అభ్యర్థి చెప్పడం సరైన పద్ధతి కాదని చురకలంటించారు. ఎన్నికలను ప్రభావితం చేసే అభ్యర్థుల వ్యాఖ్యలపై ఇసి చర్యలు తీసుకోవాలన్నారు.వివిధ పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులు అందించారు. స్కిట్‌లో భాగంగా కొడిమ్యాల కెజిబివి విద్యార్థులకు బహుమతి ప్రధానం చేశారు. వికారాబాద్ జిల్లా కోటపల్లి విద్యార్థులకు ద్వితీయ బహుమతి అందజేశారు. భూపాలపల్లి, ఆసిఫాబాద్ కలెక్టర్ల, పలువురికి ప్రశంస పత్రాలు అందించారు. ఈ కార్యక్రమంలో గవర్నర తమిళిసై, సిఇఓ వికాస్ రాజ్, తదితరలు పాల్గొన్నారు.

## ఉద్యోగాలు లేవ్.. మోడీ అచ్చే దిన్ నయ్.. ధరలు మండిపోతున్నాయ్

### - కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే

**పిసిడబ్ల్యూ న్యూస్/హైదరాబాద్ :** మోడీ పాలనలో ఉద్యోగాలు లేవు.. అచ్చే దిన్ నయ్.. దేశంలో ధరలు మండిపోతున్నాయని.. ప్రజలు నానా కష్టాలు పడుతున్నారని కాంగ్రెస్ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే తీవ్రస్థాయిలో విమర్శించారు.గురువారం హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో కాంగ్రెస్ బూత్ లెవల్ మీటింగ్ నిర్వహించారు. ఈ సంద్భంగా మల్లికార్జున్ ఖర్గే మాట్లాడుతూ.. కాంగ్రెస్ పార్టీకి బూత్ లెవల్ కార్యకర్తలే బలమని.. రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీని గెలిపించినందుకు కృతజ్ఞతలు తెలిపారు.రాహుల్ గాంధీతో



పాటు కాంగ్రెస్ నాయకులు, కార్యర్తల కృషితోనే తెలంగాణలో కాంగ్రెస్ పార్టీ అధికారంలోకి వచ్చిందన్నారు. తెలంగాణలో రేవంత్ సర్కార్ బాగా పనిచేస్తుచేస్తోందని.. కాంగ్రెస్ ఇచ్చిన ఆరు గ్యారంటీలను రేవంత్ సర్కార్.. 100 రోజుల్లో నెరవేరుస్తుందని చెప్పారు.మోదీ సర్కార్ ప్రకటనలు తప్ప.. పనులు మాత్రం జరగడం లేదన్నారు. రెండు కోట్ల ఉద్యోగాలు ఇస్తామన్న ప్రధాని మోడీ హామీ ఏమైందని ఆయన ప్రశ్నించారు. నల్లధనంపై ఇచ్చిన హామీని మోడీ మర్చిపోయారని విమర్శించారు. బిజెపియేతర రాష్ట్రాల్లో ప్రభుత్వాలను పడగొట్టేందుకు మోడీ, అమిత్ షాలు కుట్రలు చేస్తున్నారని ఖర్గే అన్నారు.

## ప్రొఫెసర్ కోదండరామ్ ఎమ్మెల్సీ పదవి



**పిసిడబ్ల్యూ న్యూస్/హైదరాబాద్:** గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలను గవర్నర్ తమిళిసై సౌందర్ రాజన్ గురువారం ప్రకటించారు. ఎమ్మెల్సీలుగా ప్రొ. కోదండరామ్, అమరుల్లా ఖాన్ నియమకం అయ్యారు. రాజ్ భవన్ ఉత్తర్వులు జారీ చేసింది. గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీ అభ్యర్థుల పేర్లను తెలంగాణ ప్రభుత్వం నామినేట్ చేయగా.. గవర్నర్ నేడు ఆమోదించారు. అటు టీఎస్ పిఎస్సి ఛైర్మన్‌గా మాజీ డిజిపి మహేందర్ రెడ్డి నియామకం అయ్యారు. మహేందర్ రెడ్డి నియామకానికి గవర్నర్ తమిళిసై ఆమోదం తెలిపారు.

## నేను మేస్త్రీనే.. తెలంగాణను పునర్మించే మేస్త్రీని: సీఎం రేవంత్ రెడ్డి



**పిసిడబ్ల్యూ న్యూస్/హైదరాబాద్:** ఫిబ్రవరి నెలాఖరు వరకు రైతుల ఖాతాల రైతు భరోసా ద్వారా నగదు జమచేస్తామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చెప్పారు. గురువారం హైదరాబాద్ ఎల్బీ స్టేడియంలో కాంగ్రెస్ కార్యకర్తల బూత్ లెవల్ సమావేశ సభ నిర్వహించారు. ఈ సంరద్భంగా సీఎం రేవంత్ మాట్లాడుతూ.. తాను మేస్త్రీనే.. తెలంగాణను పునర్మించే మేస్త్రీని అన్నారు.అధికారంలోకి వచ్చిన 100 రోజుల్లో హామీలు అమలు చేస్తామని చెప్పాం.. అధికారంలోకి వచ్చి 50 రోజులు కాలేదు.. హామీలు అమలు చేయడం లేదని బిఆర్ఎస్ నేతలు అడుగుతున్నారని.. మరి, వాళ్లు ఇచ్చిన హామీలు ఎందుకు నెరవేర్చలేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మండిపడ్డారు. రెండు హామీలను ఇప్పటికే అమలు చేశామని.. ఫిబ్రవరి మొదటి వారంలో మరో రెండు హామీలను అమలు చేస్తామని చెప్పారు.అవినీతి పరులను, కోటీశ్వరులను కెసిఆర్ రాజ్యసభకు పంపించారని విమర్శించారు. అసెంబ్లీ ఎన్నికల్లో బిఆర్ఎస్ ను ఓడించామని.. త్వరలో జరగబోయే పార్లమెంట్ ఎన్నికల్లో తరిమికొడదామని అన్నారు. పులి బయటకు వస్తుందని బిఆర్ఎస్ నేతలు అంటున్నారని.. పులి వస్తే బోనులో పెట్టి బొందపెడతామని సీఎం రేవంత్ రెడ్డి చురకలు అంటించారు.

## ప్రజాస్వామ్యాన్ని పరిపుష్టం చేసేందుకు ఓటు వేయాలి: ప్రధాని



**పిసిడబ్ల్యూ న్యూస్/ఢిల్లీ:** దేశ ప్రజాస్వామ్యాన్ని పరిపుష్టం చేసేందుకు అందరూ ఓటు వేయాలని ప్రధాని మోడీ పిలుపునిచ్చారు. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా దేశ ప్రజలకు ప్రధాని నరేంద్ర మోడీ శుభాకాంక్షలు తెలిపారు. ఓటర్ల దినోత్సవం భారత శక్తివంతమైన ప్రజాస్వామ్య పండుగ అని కొనియాడారు. 2047నాటికి అభివృద్ధి చెందిన భారత దేశాన్ని నిర్మించే బాధ్యత అందరిపై ఉందన్నారు. అభివృద్ధి చెందిన భారత దేశంలో మీ పేర్లను సువర్ణాక్షరాలతో చెక్కవచ్చునని మోడీ చెప్పారు. వేగంగా అభివృద్ధి చెందడంతో పాటు సరైన దిశలో వెళ్లటానికి అందరూ కలిసి రావాలని పిలుపునిచ్చారు. ఓటు అనేది అభివృద్ధిలో కీలక పాత్ర పోషిస్తుందని చెప్పారు. ఓటరుగా పేర్లు నమోదు చేసుకొని శక్తివంతమైన వ్యక్తిగా మారాలని, 25 ఏళ్ల తరువాత దేశ భవిష్యత్‌ను మార్చే శక్తి దేశ ప్రజలకే ఉందన్నారు.

## సిఎం రేవంత్ రెడ్డి తెలంగాణ రైతాంగానికి క్షమాపణ చెప్పాలి: కెటిఆర్

**పిసిడబ్ల్యూ న్యూస్/హైదరాబాద్ :** రైతు భరోసా ప్రారంభించామని పచ్చి అబద్ధాలు చెప్పినందుకు రేవంత్ రెడ్డి క్షమాపణ చెప్పాలని బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్ డిమాండ్ చేశారు. సిఎం దావోస్ వెళ్లి ప్రపంచ వేదిక పైన పచ్చి అబద్ధాలు చెప్పారని మండిపడ్డారు. అసలు ప్రారంభమే కానీ రైతు భరోసా కార్యక్రమం ద్వారా రైతులకు డబ్బులు ఇస్తున్నట్లు చెప్పడం ప్రజలను మోసం చేయడమేనని పేర్కొన్నారు. అంతర్జాతీయ వేదికలపైన రేవంత్ రైతు భరోసా



పేరుతో అబద్ధాలు చెపుతుంటే ఇక్కడ రైతుబంధు అడిగితే చెప్పుతో కొడతామని మంత్రులు అంటున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. గురువారం తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో చిట్ చాట్ నిర్వహించారు. 'అంతర్జాతీయ వేదికల పైన అబద్ధం చెప్పినట్టు రేవంత్ రెడ్డి తెలంగాణ రైతాంగానికి క్షమాపణ చెప్పాలి. ఉన్న రైతుబంధు ఇవ్వని రేవంత్ రెడ్డి లేని రైతు భరోసా గురించి మాట్లాడడం ప్రజలను తప్పుదోవ పట్టించడమే.

వివరాలు 2లో

## రాష్ట్ర ప్రగతే మా విజన్: శ్రీధర్ బాబు



**పిసిడబ్ల్యూ న్యూస్/హైదరాబాద్:** తెలంగాణ ప్రగతే మా విజన్ అని ఐటి శాఖ మంత్రి తెలిపారు. హెూ టల్ ఐటిసి కాకతీయలో సిఐఐ తెల ంగాణ ఇన్‌ఫ్రా రియల్ ఎస్టేట్ సద స్సును మంత్రి శ్రీధర్ బాబు ప్రార ంభించారు. శ్రీధర్ బాబు ప్రసం గించారు. గత ప్రభుత్వం చేపట్టని ప్రగతి పనులను ముందుకు తీసుకెళ్తామని స్పష్టం చేశారు. మూడు దశాబ్ధాలుగా స్థిరాస్తి రంగం ఎంతో అభివృద్ధి చెందిందని కొనియాడారు. అభివృద్ధిలో దేశంలోనే తెలంగాణ అగ్రగామి గా ఉండా లన్నదే తమ లక్ష్యమన్నారు. దావోస్ పర్యటనలో మౌలిక వసతులపై కూడా చర్చించా మని, సుస్థిరమైన విధానంలో స్థిరాస్తి రంగం అభివృద్ధి కోసం తమ వంతు కృషి చేస్తామన్నారు. విధా నపరమైన నిర్ణయాల్లో పారిశ్రామికవేత్తల సహకారం అవసరమని శ్రీధర్ బాబు తెలియజేశారు.

## టీఎస్‌పీఎస్సీ చైర్మన్‌గా మాజీ డిజిపి నియామకం



**పిసిడబ్ల్యూ న్యూస్/హైదరాబాద్ :** తెలంగాణ పబ్లిక్ సర్వీస్ కమిషన్(టీఎస్‌పీఎస్సీ) చైర్మన్‌గా మాజీ డీజీపీ మహేందర్ రెడ్డి నియామక మయ్యారు. మహేందర్ రెడ్డి నియామకాన్ని రాష్ట్ర గవర్నర్ తమిళిసై ఆమోదించారు. కాంగ్రెస్ ప్రభుత్వం వచ్చిన తర్వాత టీఎస్‌పీఎస్సీ చైర్మన్ తోపాటు బోర్డు సభ్యులు కూడా రాజీనామా చేసిన సంగతి తెలిసిందే. వారి రాజీనామాలను గవర్నర్ అమోదించడంతో ప్రభుత్వం కొత్త చైర్మన్, సభ్యులను నిమించింది. చైర్మన్‌గా మాజీ డీజీపీ మహేందర్ రెడ్డితోపాటు బోర్డు సభ్యులుగా రిటైర్డ్ ఐఏఎస్ అనిత రాజేంద్ర, పాల్వాయి రజనీ కుమారి, అమీర్ ఉల్లాఖాన్, యాదయ్య, వై రాంమోహన్ రావులను కాంగ్రెస్ సర్కార్ నియమించింది.

## నేడు కెసిఆర్ అధ్యక్షతన బిఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ భేటీ...

**పిసిడబ్ల్యూ న్యూస్/హైదరాబాద్:** 26వ తేదీన బిఆర్ఎస్ అధినేత కెసిఆర్ అధ్యక్షతన బిఆర్ఎస్ పార్లమెంటరీ పార్టీ సమావేశం జరగనుంది. శుక్రవారం మధ్యాహ్నం 12:30 గంటలకు ఎర్రవల్లిలోని కెసిఆర్ వ్యవసాయ క్షేత్రంలో ఈ భేటీ జరగనుంది. పార్లమెంట్ సమావేశాల్లో అనుస రించాల్సిన వ్యూహంపై చర్చించనున్నారు. ఈ సమావేశానికి లోక్‌సభ, రాజ్యసభ ఎంపీలతో పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ కెటిఆర్, మాజీ మంత్రి హరీశ్‌రావు హాజరు కానున్నారు.

## ప్రతీ పోలీస్ స్టేషన్ లోనూ సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలంటూ సుప్రీం కోర్టు ఆదేశాలు..



**పిసి డబ్ల్యూ న్యూస్/హైదరాబాద్:** సుప్రీంకోర్టు ఊహించని ఆదేశాలు జారీ చేసింది.ప్రతీ పోలీస్ స్టేషన్ల లోను సీసీ కెమెరాలను ఏర్పాటు చేయాలని కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలను ఆదేశించింది. అన్ని పోలీస్ స్టేషన్ల లోను సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని, దేశం లోని అన్ని రాష్ట్రాలతో పాటు కేంద్ర పాలిత ప్రాంతాల ప్రధాన కార్యదర్శులను సుప్రీం కోర్టు ఆదేశించింది. ఫ్రెండ్లీ పోలీసింగ్ అని ఎన్ని మాటలు చెప్పినా సామాన్య ప్రజలకు పోలీస్ స్టేషన్లలో దారుణమైన అనుభవాలు ఎదురవుతున్నాయి. అధికారం ఉన్న వారికి.. డబ్బులు ఉన్న వారికి పోలీసులు కొమ్ముకాస్తూ.. సామాన్యులపై ఉక్కుపాదం మోపుతున్నారనే ఆరోపణలు మాత్రం పోవటం లేదు. కొన్ని పీఎస్ లు ఏకంగా సెటిల్ మెంట్లకు అడ్డాగా మారుతున్నాయి. లాకప్ డెత్, బెదరింపులు, వసూళ్లు, అక్రమార్కులకు అండదండగా ఉంటున్నారనే ఆరోపణలతో ఆ వ్యవస్థపై నమ్మకం లేని పరిస్థితి నెలకొంది. కొన్ని స్టేషన్ లలో మాటల్లో చెప్పలేని ఘోరాలు కూడా జరగుతున్నాయి. ఇలా పీఎస్ లలో జరిగేది ప్రతీదీ పారదర్శకంగా ఉండాలనే ఉద్ధేశ్యంతో, తద్వారా సామాన్యులకు న్యాయం జరగాలనే యోచనతో పీఎస్‌ల విషయంలో సుప్రీం కోర్టు జూలు విదిలించింది. అన్ని పోలీస్ స్టేషన్లలో సీసీ కెమెరాలు ఏర్పాటు చేయాలని ఆయా రాష్ట్రాల సీఎస్ లకు ఆదేశాలు జారీ చేసింది.దీనికి సంబంధించి పనులు ఎంత వరకూ జరిగాయో తమకు ఎప్పటికప్పుడు తెలియజేయాలని కూడా ఆదేశించింది.

## మాజీ సీఎం కేసీఆర్‌పై కేసు నమోదు చేయండి: హైకోర్టు

**పిసిడబ్ల్యూ న్యూస్/హైదరాబాద్ :** బీఆర్ఎస్ పార్టీకి చెందిన ఎక్సెలెన్స్ సెంటర్ ఏర్పాటు కోసం గత ప్రభుత్వం కోకాపేటలో 11 ఎకరాల స్థలం కేటాయింపు విషయంలో ఆ పార్టీ అధ్యక్షుడు కేసీఆర్‌పై కేసు నమోదు చేయాల్సిందిగా గురువారం హైకోర్టు ఆదేశించింది. అప్పటి రెవెన్యూ సెక్రటరీ నవీన్ మిట్టల్, ప్రధాన కార్యదర్శిపైనా కేసులు నమోదు చేయాలంటూ రాష్ట్ర అవినీతి నిరోధక శాఖ డైరెక్టర్ జనరల్‌ను ఆదేశించింది. తదుపరి విచారణను మరో పిటిషన్ (నెం. 45/2024) తో అటాచ్ చేస్తున్నట్లు డివిజన్ బెంచ్ క్లారిటీ ఇచ్చింది. ఈ భూమి లావాదేవీలతో సంబంధం ఉన్న రెవెన్యూ శాఖ అధికారులను కూడా జవాబుదారీ చేయాలంటూ బెంచ్ నొక్కిచెప్పింది. కోకాపేటలో (సర్వే నెం. 239, 240) బీఆర్ఎస్ పార్టీ ఆధ్వర్యంలో ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ ఎక్సెలెన్స్ అండ్ హ్యూమన్ రిసోర్స్ డెవలప్‌మెంట్ సెంటర్ కోసం 11 ఎకరాల స్థలాన్ని కేటాయిస్తూ గతేడాది ఒక మెమో (నెం. 12425) లాండ్ అడ్మినిస్ట్రేషన్ విభాగం నుంచి జారీ అయింది. ఈ ఉత్తర్వుల మేరకు రంగారెడ్డి జిల్లా అప్పటి కలెక్టర్ ఒక్కో ఎకరానికి రూ. 3.42 కోట్ల చొప్పున మార్కెట్ విలువ ప్రకారం మొత్తం 11 ఎకరాలకు రూ. 37.53 కోట్ల మేర ధరను ఫిక్స్ చేస్తూ ఉత్తర్వులు ఇచ్చారు. కానీ ఈ భూమి ధర మొత్తం రూ. 1100 కోట్ల మేర ఉంటుందని, అతి చౌకకు బీఆర్ఎస్ పార్టీకి కట్టబెట్టడాన్ని సవాలు చేస్తూ వెంకట్రామిరెడ్డి దాకలు చేసిన ఆ పిటిషన్‌లో పేర్కొన్నారు. ప్రభుత్వ నిర్ణయాన్ని సవాలు చేస్తూ వెంకట్రా మిరెడ్డి గతంలో హైకోర్టులో పిటిషన్‌ను దాఖలు చేశారు. చీఫ్ జస్టిస్ నేతృత్వంలోని డివిజన్ బెంచ్ ఈ పిటిషన్‌ను గురువారం విచారించి పై ఉత్తర్వులు ఇచ్చింది. ఈ పిటిషన్‌పై గతంలో విచారణ జరగ్గా, రంగారెడ్డి జిల్లా కలెక్టర్ తరఫున హాజరైన న్యాయవాది గతేడాది ప్రభుత్వం ఇచ్చిన ఉత్తర్వుల మేరకు సీసీఎల్ఏకు లేఖ రాశానని మే 16న కోర్టుకు వివరిం చారు. సీసీఎల్ఏ సైతం ఈ భూమి విషయంలో తెలంగాణ స్టేట్ లాండ్ మేనేజ్‌మెంట్ అథారిటీకి లేఖ రాసిందని, పరిశీలన అనంతరం సానుకూలంగా సిఫారసు చేసిందని గుర్తుచేశారు. ఈ లావాదేవీలకు కొనసాగిం పుగా హెచ్ఎండీఏ సైతం 11 ఎకరాలను కేటాయిస్తూ నిర్ణయం తీసుకున్నదని తెలిపారు. తాజా విచారణలో చీఫ్ జస్టిస్ నేతృత్వంలోని డివిజన్ బెంచ్ పిటిషనర్ తరఫునా, బీఆర్ఎస్ తరఫునా హాజరైన న్యాయవాదుల వాదనలను పరిగణనలోకి తీసుకుని పార్టీ అధినేత, అప్పటి ప్రధాన కార్యదర్శి, అప్పటి రెవెన్యూ సెక్రటరీ, బాధ్యులైన మరికొద్దిమంది రెవెన్యూ అధికారులపై కేసులు నమోదు చేయాలంటూ ఏసీబీ డైరెక్టర్ జనరల్‌కు ఆదేశాలు ఇచ్చింది.

## తెలంగాణలో వేర్వేరు రోడ్డు ప్రమాదాలు




**పిసి డబ్ల్యూ న్యూస్/హైదరాబాద్:** తెలంగాణలో వేర్వేరు రోడ్డు ప్రమాదాలు చోటుచేసుకున్నాయి. రంగారెడ్డి జిల్లా నార్సింగిలో బైక్‌ను కారు ఢీకొట్టడంతో ఒకరు మృతి చెందారు. ప్రమాదం జరిగిన వెంటనే డ్రైవర్ కారు వదిలి పారిపోయాడు. పోలీసులు ఘటనా స్థలానికి చేరుకొని కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.మేడ్చల్ జిల్లా మూడు చింతలపల్లి వద్ద రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. స్కూల్ బస్సును లారీ ఢీకొట్టడంతో డ్రైవర్ తీవ్రంగా గాయపడ్డారు. వెంటనే అతడిని స్థానిక ఆస్పత్రికి తరలించారు. డ్రైవర్ పరిస్థితి విషమంగా ఉందని ఆస్పత్రి వర్గాలు వెల్లడించినట్టు సమాచారం. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

# సిఎం రేవంత్ రెడ్డి తెలంగాణ రైతాంగానికి క్షమాపణ చెప్పాలి: కెటిఆర్

(మొదటి పేజీ తరువాయి)

రేవంత్ రెడ్డి 45 రోజుల్లో సాధించింది కేవలం ఢిల్లీ పర్యటనలు చేయడం మాత్రమే. తెలంగాణ పరిపాలన ఢిల్లీ నుంచి జరుగుతుందని ముందే చెప్పినం ప్రస్తుతం అదే జరుగుతుంది.రాష్ట్రం దివాలా తీసిందని చెబుతూనే ముఖ్యమంత్రికి కొత్త క్యాంపు కార్యాలయం ఎందుకు కడుతున్నారు. ఉన్న క్యాంపు కార్యాలయాన్ని పక్కనపెట్టి కొత్త క్యాంపు కార్యాలయం ఎందుకో ప్రజలకు చెప్పాలి. కేవలం భేషజాల వల్లనే రేవంత్ రెడ్డి ప్రగతి భవన్ వాడలేదు. ముఖ్యమంత్రి మారినప్పుడల్లా కొత్తవి కట్టుకుంటాపోతే ఎట్లా? అవసరం లేని భవనాలు కట్టడానికి రేవంత్ రెడ్డికి డబ్బులు వస్తున్నాయి కానీ రైతుబంధుకు నిధులు వేయడానికి రావట్లేదు. ఒకప్పుడు ప్రభుత్వ సలహాదారులు వద్దు అంటూ గతంలో కోర్టులో కేసు వేసిన రేవంత్ రెడ్డి ఇప్పుడు రాజకీయ నిరుద్యోగులను సలహాదారులుగా నియమించుకుంటున్నారు. ప్రభుత్వాన్ని రాజకీయ పునరావాస కేంద్రంగా మార్చారు. ముఖ్యమంత్రి దావోస్ పర్యటనపైన ఉపముఖ్యమంత్రి భట్టి మాటల దాడి చేశారు. తాజాగా భట్టి ఒక సమావేశంలో ఇదే తీరుగా మాట్లాడారు. అంతర్జాతీయ సంస్థలు, మల్టి నేషనల్ కంపెనీల వలన సామాజిక న్యాయం, సమానత్వం, ఉద్యోగ, ఉపాధి కల్పన భూతద్దం వెతికి చూసిన కనిపించవు అంటూ ఉపముఖ్యమంత్రి భట్టి ఒకవైపు మాట్లాడుతుంటే ముఖ్యమంత్రి మాత్రం ఆదే అంతర్జాతీయ సంస్థలతో ఒప్పందాల కుదురుచుకుంటున్నారు.మరి భట్టి విక్రమార్క ఎంఎన్‌సి కంపెనీలతో ఒప్పందాలు చేసుకున్న రేవంత్‌రెడ్డిపైన మాట్లాడుతున్నారా భట్టి చెప్పాలె. భట్టి విక్రమార్క వ్యాఖ్యలు చూస్తుంటే రేవంత్‌రెడ్డి దావోస్ ఎందుకు పోయింద్రో చెప్పాలని ప్రశ్నించినట్లు ఉంది. ఇది ముఖ్యమంత్రి దావోస్ పర్యటనపైన ఉప ముఖ్యమంత్రి భట్టి చేసిన మాటల దాడి లెక్క ఉంది. పది సంవత్సరాలపాటు అదానీని రాష్ట్రానికి వస్తామన్న రానివ్వలేదు. ఆదానీ పెట్టుబడులు మోడీకే లాభం అని చెప్పిన కాంగ్రెస్ పార్టీ, ఈరోజు ఒప్పందం ఎలా చేసుకున్నారో చెప్పాలి. ఒకవైపు రాహుల్ గాంధీ, అదానీని తిడుతుంటే ఇక్కడ రేవంత్ రెడ్డి మాత్రం ఆయనతో ఒప్పందం చేసుకుంటున్నారు. కాంగ్రెస్ పార్టీ ఒక ముఖ్యమంత్రిని ఐదు సంవత్సరాలు కొనసాగించిన చరిత్ర లేదు. ఒకాయన నేనే నెంబర్ 2 అంటాడు. ఉప ముఖ్యమంత్రి భార్య మాత్రం మిగతా లీడర్లని పారాషూట్ లీడర్లు అంటుంది. ఇంకోయాన నా మాటనే చెల్లుతుంది అంటారు. ఇట్లా అనేక వైరుధ్యాల మధ్యన ఈ ప్రభుత్వం కొనసాగుతుంది.కాంగ్రెస్ పార్టీ లీడర్లు ఎన్ని రకాల దృష్టి మరలచే ప్రయత్నాలు చేసినా 420 హామీల అమలు చేసేలా వెంటాడుతాం. గతంలో నేను దావోస్ పోయినప్పుడు స్విస్ బ్యాంకులో డబ్బులు దాచుకున్నామంటూ విమర్శలు చేశారు. మరి గతంలో మాట్లాడిన ఉత్తమకుమార్‌రెడ్డిలాంటోళ్లు దావోస్ బోగస్ అనే విషయం పైన ఇప్పుడు మాట్లాడాలి' అని కెటిఆర్ డిమాండ్ చేశారు.పార్లమెంట్ స్థానాల వారీగా సన్నాహక సమావేశాలను విజయవంతంగా పూర్తిపార్లమెంట్ స్థానాల వారీగా సన్నాహక సమావేశాలను విజయవంతంగా పూర్తి చేసుకున్నామని వెల్లడించారు. త్వరలో 30,000 మంది సోషల్ మీడియా కార్యకర్తలతో సమావేశాలు నిర్వహిస్తున్నామన్నారు. 14 అసెంబ్లీ స్థానాలను స్వల్ప ఓట్ల తేడాతో కోల్పోయామని తెలిపారు. మొన్న జరిగిన పార్లమెంటు సన్నాహక సమావేశంలో మంచి ఫీడ్ బ్యాక్ కార్యకర్తల నుంచి వచ్చిందని చెప్పుకొచ్చారు. పార్టీ పరంగా తీసుకోవాల్సిన చర్యల గురించి సూచనలు ఇచ్చారని వెల్లడించారు. గతంలో జరిగిన కార్యక్రమాలపైన కూడా విమర్శనాత్మకమైన ఫీడ్ బ్యాక్ ఇచ్చారని తెలిపారు. పార్లమెంట్ ఎన్నికలకు సంబంధించి కూడా క్షేత్రస్థాయి నుంచి ఫీడ్ బ్యాక్ వచ్చిందన్నారు. కొత్త ప్రభుత్వం పైన స్వల్ప కాలంలోనే పలు వర్గాల నుంచి విపరీతమైన వ్యతిరేకత వచ్చిందని తెలిపారు. కొత్త ప్రభుత్వానికి సమయం ఇవ్వాలన్న వాళ్ళకి, ప్రతిపక్షాలు చెప్పే మాటలు వినే సహనం కూడా ఉండాలని సూచించారు.రైతుబంధు అడిగితే చెప్పుతో కొట్టాలన్నటువంటి మాటలు ప్రజలను మనసులు గాయపరుస్తాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వంలోకి అధికారంలోకి వచ్చేందుకు చెప్పిన మాటలను ప్రధాన ప్రతిపక్షంగా గుర్తుచేస్తున్నామని వెల్లడించారు. ఈరోజుకు కూడా రెండు ఎకరాలకు మించి రైతుబంధు పడదం లేదని గుర్తు చేశారు. 9 మంది ఆటో డ్రైవర్లు ఆత్మహత్య చేసుకున్న వారికి పార్టీ తరఫున ఆదుకుంటామని భరోసా ఇచ్చారు. రాష్ట్రంలో ఉన్న లక్షల మంది ఆటో డ్రైవర్ల సమస్యల పైన పార్టీ తరఫున మాట్లాడదాం, వారి సమస్య లపైన ప్రధాన ప్రతిపక్షంగా గొంతు విప్పుతామని వెల్లడించారు. ఇంత స్వల్పకాలంలో అనేక వర్గాలను దూరం చేసుకున్న ప్రభుత్వం కాంగ్రెస్ ప్రభుత్వం అని దుయ్యబట్టారు. తెలంగాణ ప్రయోజనాలను శాశ్వతంగా తాకట్టుపెట్టేలా కెఆర్ ఎంబి అంశం పైన ప్రభుత్వం వ్యవహరించిందని విమర్శించారు. ఈ వ్యవహారం పైన శాసనసభలో చర్చించాల్సి ఉందని, అఖిల పక్షాన్ని వేయాల్సిందన్నారు. ఇలాంటి అన్ని అంశాల పైన కచ్చితంగా ప్రతిపక్షంగా మాట్లాడుతామని స్పష్టం చేశారు. కృష్ణ బేసిన్‌లో ఉన్న ప్రజల ప్రయోజనాలను కేంద్రంకు తాకట్టు పెట్టింది కాంగ్రెస్ ప్రభుత్వం అని విమర్శించారు.కొత్తగా వచ్చినామని చెప్తున్న ప్రభుత్వం మరి అడ్డగోలుగా ఎందుకు నిర్ణయాలు తీసుకుంటుందో చెప్పాలన్నారు. ఫార్మాసిటీ రద్దు, ఎయిర్‌పోర్టు మెట్రో రద్దు పైన ఏం జరిగిందో ప్రజలకు చెప్పాలి, కనీసం కేబినెట్ సమావేశంలో కూడా చర్చించినట్టు లేదన్నారు. రాష్ట్ర ప్రయోజనాలకు సంబంధించిన ఇంతటికీ కీలకమైన అంశం పైన ఏం జరిగిందో ప్రజలకు వివరించాలని సూచించారు. మాకు ఇచ్చిన అవకాశాన్ని సద్వినియోగం చేసుకొని తెలంగాణ రాష్ట్రాన్ని బంగారు తునక లెక్క కాంగ్రెస్‌కు అప్పగించామని స్పష్టపర్చారు. కొంత సమయం ఇద్దామని కెసిఆర్ చెప్పారు కానీ. అడ్డగోలుగా తెలంగాణ ప్రయోజనాలను తాకట్టు పెట్టేలా కాంగ్రెస్ ప్రభుత్వం తీసుకున్న నిర్ణయాల పైన మాట్లాడక తప్పడం లేదన్నారు. రెండు జాతీయ పార్టీలు కెసిఆర్ పైన కుట్ర పనేందుకు జతకట్టాయని ఆరోపించారు. రానున్న లోక్సభ ఎన్నికల్లోను ఈ రెండు పార్టీలు కుమ్మక్కై ఎన్నికల్లో కొట్లాడుతాయని, అందులో భాగంగానే బండి సంజయ్ మాట్లాడుతున్నా రన్నారు. అందులో భాగంగానే రేవంత్ రెడ్డి కూడా ఆదానితో జతకట్టారని తెలిపారు. ప్రజలకు ఇచ్చిన హామీలను అమలు చేయడానికి పక్కన పెట్టిన విషయం ప్రజలకు తెలవకుండా కాంగ్రెస్ ప్రభుత్వం అటెన్షన్ డైవర్షన్ పనులకు పాల్పడుతోందని దుయ్యబట్టారు. నిరుద్యోగ భృతి పైన భట్టి విక్రమార్క అసెంబ్లీలో తప్పుడు మాట చేప్పారన్నారు.రాష్ట్రంలో బెల్టు షాపులు ఎత్తేస్తామని చెప్పినా కాంగ్రెస్ పార్టీ ఈరోజు ఎలైట్ బార్లు పెడతామంటోందని తెలిపారు. కాళేశ్వరంతో ఒక్క ఎకరానికి నీళ్లు రాలేదంటూనే కొండ సురేఖ నిన్న లక్ష ఎకరాలకు నీళ్లు ఇచ్చినామని చెబుతోందని గుర్తు చేశారు. పంటకు 500 బోనస్ మద్దతు ధర ఇస్తారా ఇవ్వరో చెప్పాలి అని అన్నారు. ఎన్నికల కోడ్ అమలులోకి రాకముందే జీవోలు ఇవ్వండని డిమాండ్ చేశారు. వంద రోజుల హామీలపైన అమలు ఇచ్చిన వాటిపైన జీవోలు ముందే ఇవ్వండన్నారు. 6 గ్యారంటీల్లో ఉన్న 13 హామీల అమలుపైన వెంటనే జీవోలు ఇవ్వాలని డిమాండ్ చేశారు. రాష్ట్రంలో కోటి 57 లక్షల మంది 2500 ఆర్థిక సహాయం కోసం ఎదురుచూస్తున్నారన్నారు. హామీల అమలుపైన చేతులెత్తేస్తే ప్రజలు నిలదీస్తారన్నారు. పార్లమెంట్ ఎన్నికలు ఎప్పుడు వచ్చిన కొట్లాడేందుకు సంసిద్ధంగా ఉన్నామని స్పష్టపర్చారు. శుక్రవారం పార్లమెంటరీ పార్టీ సమావేశం పార్టీ అధ్యక్షులు కెసిఆర్ ఆధ్వర్యంలో ఉన్నదన్నారు. శనివారం పార్టీ మైనార్టీ విభాగం సమావేశం ఉందని తెలిపారు. ప్రస్తుతం సర్పంచుల పాలన కాలంలో నిర్మాణం పూర్తి చేసుకున్న భవనాలు మౌలిక వస్తువులను వెంటనే ప్రారంభిం చేలా ప్రభుత్వం చర్యలు తీసుకోవాలన్నారు.ఇంఛార్జీల పేరిట గ్రామాలలో నడిపించే కంటే ప్రభుత్వానికి చిత్తశుద్ధి, ధైర్యం ఉంటే ఎన్నికలు పెట్టాలని డిమాండ్ చేశారు. బండి సంజయ్ కరీంనగర్‌కు చేసిన పనులెంటో వివరించాలని, బండి సంజయ్ చెప్పిన అంశాల పైన మా సీనియర్ నాయకులు వినోద్ తో కరీంనగర్లో ఎక్కడ చర్చకు వస్తారో చెప్పాలి అని కెటిఆర్ సవాల్ విసిరారు.

## కాంగ్రెస్ అధికార దుర్వినియోగానికి పాల్పడుతోంది: కవిత



**పిసి డబ్ల్యూ న్యూస్/జగిత్యాల:** తెలంగాణలో కాంగ్రెస్ అధికార దుర్వినియోగానికి పాల్పడుతోందని ఎంఎల్‌సి కవిత మండిపడ్డారు. జగిత్యాల సబ్‌జైలులో హబ్సిపూర్ సర్పంచ రాజేశ్వర్ రెడ్డిని ఎంఎల్‌సి కవిత పరామర్శించారు. మెట్‌పల్లి బిఆర్ఎస్ కార్యాలయంలో ఎంఎల్‌సి కవిత మీడియా సమావేశంలో మాట్లాడారు. బిఆర్ఎస్ నేతలపై అక్రమంగా కేసులు పెట్టి వేధిస్తోందని దుయ్యబట్టారు. బిఆర్ఎస్ నేతలపై కాంగ్రెస్ ఎంఎల్ఎ జీవన్ రెడ్డి కక్షపూరితంగా వ్యవహరిస్తున్నారని ధ్వజమెత్తారు. తెలంగాణలో మహిళలు, విద్యార్థులు, రైతులకు రక్షణ కరువైందని విమర్శలు గుప్పించారు. జీవన్ రెడ్డి క్షకపూరిత చర్యలు పాల్పడితే ప్రజలు తిరగబడే రోజు వస్తుందని కవిత హెచ్చరించారు. ప్రజల కోసం జీవన్ రెడ్డి పని చేసి మంచి పేరు తెచ్చుకోవాలని కానీ ఇతర పార్టీల నాయకులపై అక్రమ కేసులు పెడితే ఊరుకోమని, చట్ట పరంగా ఎదుర్కొంటామని సవాల్ విసిరారు.గత 30 ఏళ్లలో జరగని అభివృద్ధి బిఆర్ఎస్ పాలనలో జరిగిందని ప్రశంసించారు. తమ పాలనలో ఫ్రెండ్లీ పోలీసింగ్‌తో ప్రజలను పువ్వుల్లో పెట్టుకొని చూసుకున్నామని తెలిపారు. యూనివర్సిటీలో శాంతియుతంగా ధర్నా చేస్తున్న ఆడపిల్ల జట్టును మహిళ పోలీసులు లాగిన సంఘటనను కవిత ఖండించారు. కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తరువాత ఖాకీల రాజ్యం నడుస్తోందని దుయ్యబట్టారు. గతంలో కాంగ్రెస్, ఖాకీలపై పోరాటం చేసి తెలంగాణ తెచ్చుకున్నామని గుర్తు చేశారు. కాంగ్రెస్ ఇచ్చి హామీలు ప్రజలకు చేరే వరకు పోరాటం చేస్తామని కవిత హెచ్చరించారు.

## అధికారం కోల్పోయినా కేటీఆర్‌కు అహంకారం తగ్గలే : మంత్రి పొన్నం ప్రభాకర్ ఫైర్



**పిసి డబ్ల్యూ న్యూస్/హైదరాబాద్:** అధికారం కోల్పోయినా కేటీఆర్‌కు ఇంకా అహంకారం తగ్గలేదని మంత్రి పొన్నం ప్రభాకర్ ఫైర్ అయ్యారు. ఎల్బీ స్టేడియం బూత్ లెవల్ మీటింగ్‌లో ఆయన శుక్రవారం మాట్లాడుతూ.. కేటీఆర్ పదే పదే కరీంనగర్ జిల్లాలో గెలిచిన తనపై, కవ్వంపల్లి సత్యనారాయణ, ఆది శ్రీనివాస్, మేడిపల్లి సత్యంలపై బట్టలు విప్పుతానని విమర్శలు చేస్తున్నాడని ఆరోపించారు. ఆయనకు అంత ఆసక్తి ఉంటే స్వయంగా తామే విప్పి చూపిస్తామని పొన్నం చురకలు అంటించారు. ఎస్సీ, ఎస్టీ, బీసీలు గెలిస్తే కేటీఆర్ ఓర్చుకోలేకపోవడం విచిత్రంగా ఉందన్నారు. బడుగు, బలహీన వర్గాలంటే అంత అలుసా.. అని ప్రశ్నించారు. పదేళ్ల బీఆర్ఎస్ ప్రభుత్వ తప్పిదాలపై విచారణ జరుగుతోందని, త్వరలోనే అందరి లెక్కలు తేల్చుతామని హెచ్చరించారు. ఇక కవితకు కొత్తగా బీసీలపై ప్రేమ వచ్చిందని, పదేళ్లు అధికారంలో ఉన్నప్పుడు జ్యోతిరావ్ పూలే విగ్రహం పెట్టాలని ఎందుకు సోయి రాలేదని మండిపడ్డారు. కేసీఆర్ ఫ్యామిలీ దొంగ జిమ్మిక్కులను ప్రజలంతా గమనిస్తున్నారని, పార్లమెంట్ ఎన్నికల్లోనూ పాతి పెడతారని నొక్కి చెప్పారు.

## రైతులకు సీఎం రేవంత్ రెడ్డి శుభవార్త.. రైతు భరోసాపై కీలక ప్రకటన



**పిసి డబ్ల్యూ న్యూస్/హైదరాబాద్:** ఆరు గ్యారంటీల అమలుపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి కీలక వ్యాఖ్యలు చేశారు. గురువారం సాయంత్రం ఎల్బీ స్టేడియంలో తెలంగాణ కాంగ్రెస్ పార్టీ బూత్ లెవెల్ లీడర్స్ సమావేశం నిర్వహించారు. ఈ సభలో రేవంత్ రెడ్డి పాల్గొని మాట్లాడుతూ.. అధికారంలోకి వచ్చిన రెండ్రోజుల్లోనే రెండు గ్యారంటీలు అమలు చేశామని గుర్తుచేశారు. ఫిబ్రవరి రెండో వారంలో మరో రెండు గ్యారంటీలు అమలు చేస్తామని ప్రకటించారు. అంతేకాదు.. ఫిబ్రవరి నెలఖరు వరకు రైతుభరోసా ద్వారా నగదు అందిస్తామని హామీ ఇచ్చారు. పదే పదే బీఆర్ఎస్ నేతలు చేస్తున్న మేస్త్రీ కామెంట్స్‌పై రేవంత్ రెడ్డి స్పందించారు.'అవును నేను మేస్త్రీనే. తెలంగాణను పునర్:నిర్మించే మేస్త్రీని' అని కీలక వ్యాఖ్యలు చేశారు. వచ్చే పార్లమెంట్ ఎన్నికల్లో మోడీని ఓడించి రాహుల్ గాంధీని ప్రధాని చేయాలని పిలుపునిచ్చారు. 18 ఏళ్లకే ఓటు, యువతకు కంప్యూటర్లు పరిచయం చేసింది రాజీవ్ గాంధీనే అన్నారు. కాంగ్రెస్ దేశం కోసం పోరాడినప్పుడు.. ఈ బీజేపీ పార్టీ ఎక్కడ ఉందన్నారు. మీ నాయకులు ఎవరైనా దేశం కోసం ప్రాణాలు ఇచ్చారా? అని సీఎం ప్రశ్నించారు. ఈ దేశం కోసం బీజేపీ చేసిన త్యాగాలు ఏంటో చెప్పాలని డిమాండ్ చేశారు.

## దర్శనానికి వచ్చే భక్తులకు ఇబ్బందులు కలుగుతే సహించేది లేదు

### - జిల్లా ఎంపీటీసీల ఫోరం అధ్యక్షులు గండు రామకృష్ణ




**పిసి డబ్ల్యూ న్యూస్/ఆత్మకూర్:** సమ్మక్క సారలమ్మ వనదేవతల దర్శనానికి వచ్చే భక్తులకు ఇబ్బందులు కలుగుతే సహించేది లేదని జిల్లా ఎంపీటీసీల పోరం అధ్యక్షులు గండు రామకృష్ణ అన్నారు. గురువారం ఆత్మకూరు మండలం అగ్రం పహాడ్ సమ్మక్క సారలమ్మ వనదేవతలను దామెర ఎంపీపీ కాగితాల శంకర్, వైస్ ఎంపీపీ జాకీర్ అలీ, బి ఆర్ ఎస్ మాజీ మండల పార్టీ అధ్యక్షులు నేరెళ్ల కమలాకర్ రెడ్డి, పోలం కృపాకర్ రెడ్డి, తో కలిసి సమ్మక్క సారల ముందు దర్శించుకుని పరిసరాలను పరిశీలించిన అనంతరం ఆయన మాట్లాడుతూ గత ప్రభుత్వ హాయములో ఆరు నెలల ముందు నుండే మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి అన్ని శాఖల అధికారులతో రివ్యూ మీటింగ్లు పెట్టి పనులను వేగవంతం చేసే వారన్నారు. జాతర చుట్టుపక్కల రైతులతో మాట్లాడి పంటలు వేయకుండా చూసేవారని జాతరకు వచ్చే భక్తులకు సకల సౌకర్యాలు కల్పించే వారన్నారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో పాలకుల నిర్లక్ష్యం అధికారుల పట్టింపు లేనితనం వల్ల జాతర చుట్టూ రైతులు వ్యవసాయ భూముల్లో పంటలు సాగు చేసుకుంటున్నారు అన్నారు. జాతరకు వచ్చే భక్తులు ఎక్కడ ఉంటారని ప్రభుత్వాన్ని ప్రశ్నించారు. గత ప్రభుత్వంలో మాజీ ఎమ్మెల్యే జాతర కోసం అని చెప్పి దాదాపు 50 కోట్ల రూపాయల నిధులు తీసుకువచ్చి రోడ్లు జాత చుట్టూ కూడా ఎంతో అభివృద్ధి చేశారని కొనియాడారు. కాంగ్రెస్ ప్రభుత్వంలో కేవలం 59 లక్షలు తీసుకువచ్చి ఏమి అభివృద్ధి చేస్తారని ప్రశ్నించారు. జాతర సమీపించిన కూడా నేటి వరకు పనులు మొదలు పెట్టకపోవడం వెనుకున్న ఆంతర్యం ఏమిటని ప్రశ్నించారు. ప్రభుత్వానికి చిత్తశుద్ధి ఉంటే వెంటనే నిధులు మంజూరు చేసి పనులను వేగవంతం చేయాలన్నారు. మళ్లీ వారం రోజులకు వచ్చి జాతరను చుట్టు పరిసరాలను పరిశీలిస్తామని గండు రామకృష్ణ అన్నారు. జాతరకు వచ్చే భక్తులకు సౌకర్యాలు కల్పించడంలో ఎండోమెంట్ అధికారులు విఫలమయ్యారని దుయ్యబెట్టారు. ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి చొరవ చూపి ఇప్పటికైనా రివ్యూ మీటింగ్ నిర్వహించి భక్తులకు వసతులు ఏర్పాటు చేయాలన్నారు

# రాష్ట్ర కాంగ్రెస్ బూత్ లెవెల్ ఏజెంట్స్ సమావేశం

**- అధ్యక్షులు బుర్ర దేవేందర్ గౌడ్..**



**పిసి డబ్ల్యూ న్యూస్/నడికూడ ప్రతినిధి:** తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి వర్యులు ఏనుముల రేవంత్ రెడ్డి పిలుపు మేరకు రాష్ట్ర స్థాయి కాంగ్రెస్ పార్టీ 'బూత్ లెవెల్ ఏజెంట్స్' సమావేశానికి పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో జరగబోయే సమావేశానికి నడికూడ మండల కేంద్రం లో కాంగ్రెస్ పార్టీ వివిధ గ్రామాల బూత్ లెవెల్ ఏజెంట్స్, గ్రామ అధ్యక్షులు,మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల తో కలిసి జెండా ఊపి ప్రారంభించిన మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు బుర్ర దేవేందర్ గౌడ్, మాట్లాడుతూ మధ్యాహ్నం 2 గంటల నుంచి సాయంత్రం 5 గంటల వరకు ఎల్బీ స్టేడియంలో జరిగే సమావేశంలో జాతీయ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే పాల్గొననున్నారు కావున అసెంబ్లీ ఎన్నికల్లో బూత్ లెవెల్ ఎజెంట్స్ క్రియాశీలకంగా పని చేయడం రాష్ట్రంలో పార్టీని గెలిపించడంలో కీలక భూమిక పోషిచడం ఈ నేపథ్యంలో పార్లమెంటు ఎన్నికలకు అనుసరించాల్సిన విధానాలపై, కాంగ్రెస్ పార్టీ హామీలు,ప్రభుత్వ పథకాల అమలు తీరును ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు సంబంధించి ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే శ్రేణులకు పలు సూచనలు చేయనున్నారు.ఈ నేపథ్యంలో అసెంబ్లీ ఎన్నికల్లో క్రియాశీలకంగా పనిచేసి పార్టీ గెలుపుకు కృషి చేసిన బూత్ లెవెల్ ఎజెంట్స్ అందరూ సమావేశానికి హాజరు కావడం చాలా సంతోషకరం అని అన్నారు.ఈ కార్యక్రమంలో మండల ముఖ్య నాయకులు గ్రామాల అధ్యక్షులు బూత్ ఎజెంట్స్,సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

# రాష్ట్ర స్థాయి బూత్ కమిటీ సమావేశానికి వెళ్ళే బస్సులను జెండా ఊపి ప్రారంభించిన జిల్లా నేతలు



**పిసిడబ్ల్యూ న్యూస్/హనుమకొండ జిల్లా స్టాపర్:** హైదరాబాద్ లాల్ బహదూర్ స్టేడియం లో గురువారం జరిగే టి పిసిసి రాష్ట్ర స్థాయి బూత్ కమిటీ సదస్సుకు వరంగల్ పశ్చిమ ఎమ్మెల్యే నాయిని రాజేందర్ రెడ్డి ఆధ్వరంలో వరంగల్ పశ్చిమ నియోజకవర్గం నుండి వెళ్ళే బస్సులను జిల్లా గ్రంధాలయలసంస్థ ఛైర్మన్ మహమ్మద్ అజీజ్ ఖాన్, హనుమకొండ జిల్లా కాంగ్రెస్ మహిళ అధ్యక్షురాలు బంక సరళ-సంపత్ జెండా ఊపి బస్సులను ప్రారంభించారు. ఈ సదస్సుకు బూత్ అధ్యక్షులు, డివిజన్ అధ్యక్షులు, బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షులు, అనుబంధ సంఘాల అధ్యక్షులు కార్పొరేటర్లు తరలి వెళ్లారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ నాయకులు లక్ష్మారెడ్డి, జిల్లా నాయకులు, మైనార్టీ నాయకులు, నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# మహబుబాబాద్ పార్లమెంట్ స్థానం లంబాడీలకే కేటాయించాలి.!

**- లంబాడీ న్యాయ వేదిక జిల్లా అధ్యక్షులు శ్యామ్ నాయక్**



**పిసిడబ్ల్యూ న్యూస్/ములుగు:** మహబుబాబాద్ పార్లమెంట్ స్థానం లంబాడీలకే కేటాయించాలని లంబాడీ న్యాయ వేదిక జిల్లా అధ్యక్షులు శ్యామ్ నాయక్ కోరారు.ములుగు జిల్లా కేంద్రం లో లంబాడీ న్యాయ వేదిక ముఖ్య నాయకుల సమావేశంలో శ్యామ్ నాయక్ మాట్లాడుతూ మహా బాద్ పార్లమెంట్. స్థానం లో లంబాడిలు తప్ప ఆదివాసీలు. ఎప్పుడు గెలువ లేదు మహా బాద్ పార్లమెంట్ పరిధిలో ఆదివాసీ జనాభా 3 .50లుమాత్రమే అదే లంబాడీలు 4 50 ల మంది జనాభా కలిగి యున్నారు అందు వలన ఇక్కడ గెలుపు లంబాడీ ల దే అని చెప్ప వచ్చును అంతే కాకుండా మహా బాద్ పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో 7లక్ష లమంది గిరిజనేత రుల జనాభా కలదు వీరు గిరిజన ప్రాంతాల్లో గిరిజన చట్టాల తో ఎన్నో ఇబ్బందులు పడుతూ కాలం వెళ్ళ దిస్తున్నారు తమ వృత్తులను సైతం కోల్పోయారు తమ హక్కుల కై గిరిజనేతర సంస్థ బలంగా పని చేస్తుంది వీరికి లంబాడిలతోఎలాంటి సమస్యలు రాలేదు కావున అత్యధిక జనాభా కలిగిన లంబాడీలు గిరిజనేతర సంస్థలు బీసీ సంఘాలసహకారంతో సునాయాసం గా లంబాడీలు గెలువగలుగు తారు కావున మహా బాద్ పార్లమెంట్ లో గెలుపు లంబాడీల దే అనిధీమా ను సామాజిక లంబాడా న్యాయ వేదిక ములుగు జిల్లా అధ్యక్షులుపాల్తియా .శ్యామ్ నాయక్ ఆశాభావం వ్యక్తం చేశారు కాంగ్రెస్ బి అర్ ఎస్ బీజేపీ ప్రధాన పార్టీలు లంబాడా సామాజిక వర్గానికి టికెట్స్ కేటాయించాలని కొరు చున్నాను గతం లోను ఇక్కడ ఆదివాసీలు గెలిచిన చరిత్ర లేదు అని ఘంటా పదంగా చెప్ప గలను అని శ్యామ్ నాయక్ అన్నారు ఈ కార్యక్రమంలో లంబాడీ జిల్లా నాయకులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పిలుపు... చలో హైదరాబాద్

**పిసిడబ్ల్యూ న్యూస్/ఆత్మకూరు:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ఎల్బీ స్టేడియంలో నిర్వహిస్తునటువంటి కాంగ్రెస్ పార్టీ తెలంగాణ రాష్ట్ర స్థాయి బూత్ లెవల్ ఏజెంట్ ల సమావేశంకు బస్సు ముందు కాంగ్రెస్ జెండా ఊపి కాంగ్రెస్ నినాదాలతో ప్రారంభించారు. ముఖ్యఅధితిగా మల్లిఖార్జున్ ఖర్గే వస్తున్నారు.ఇట్టి కార్యక్రమంకు పరకాల శాసనసభ్యులు రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు తరలివస్తున్న ఆత్మకూర్ మండల అధ్యక్షుడు కమలాపూర్ రమేష్ , ఆధ్వర్యంలో పిఎసిఎస్ చైర్మన్ ఏరుకొండ రవీందర్ గౌడ్, వర్కింగ్ ప్రెసిడెంట్ పరికరాల వాసు, మాజీ వైస్ ఎంపీపీ ముద్దంసాంబయ్య, కిసాన్ సెల్ మండల అధ్యక్షుడు రేవూరి జయపాల్ రెడ్డి,సర్పంచ్ కంచర రవికుమార్,మాజీ సర్పంచులు సమ్మాల్ ఉడుత మహేందర్,మైనారిటీ మండల అధ్యక్షుడు ఎండి కాజా, అన్ని గ్రామాల అధ్యక్షులు బూత్ కమిటీ అధ్యక్షులు ముఖ్య నాయకులు అల్వాల రవి,ఎర్ర శివారెడ్డి, పల్లె ప్రసాద్,కళింగ రాజు, కే కుమారస్వామి, ఎల గొండ రాజు, నేరెళ్ల రమణారెడ్డి,గన్నారపు భాస్కర్, జింక అశోక్ గౌడ, గాని ప్రసాద్,కే ప్రేమ్చంద్,మానగాని రాజు, ఏం కోటేశ్వర్,వదిన కుమార్, పొనుగోడు సత్యనారాయణ,నీలం రాజు, ఎస్.కె కాసిం, దామెర రాజు, మామిడిపల్లి ప్రతాప్, బొజ్జ కిషన్, పూజారి ధర్మేందర్, మండల హరీష్, కుక్కమూడి రాజేందర్‌లు బస్సులో తరలి వెళ్లారు.



# త్వరలో డబుల్ బెడ్ రూమ్ ఇండ్లు పంపిణీ..

**- మంత్రి పొన్నం ప్రభాకర్**



**పిసిడబ్ల్యూ న్యూస్/హనుమకొండ జిల్లా స్టాపర్:** హైదరాబాద్ ప్రజలకు రేవంత్ సర్కార్ మరో గుడ్ న్యూస్ చెప్పింది. జిల్లాలో అర్హులైన వారికి డబుల్ బెడ్ రూం ఇళ్లు పంపిణీ చేయనున్నట్టు.. హైదరాబాద్ జిల్లా ఇంఛార్జ్, మంత్రి పొన్నం ప్రభాకర్ బుధవారం కీలక ప్రకటన చేశారు. జిల్లా అభివృద్ధి, సంక్షేమంతో పాటు పెండింగ్ పనుల పురోగతిపై సమీక్ష నిర్వహించిన మంత్రి పొన్నం ఈ ప్రకటన చేశారు. జిల్లాలో ఏడు ప్రాంతాల్లో డబుల్ బెడ్ రూం ఇళ్ల నిర్మాణాలు ఇప్పటికే పూర్తయ్యాయని తెలిపారు. జీహెచ్ఎంసీ అధికారులతో సమన్వయం చేసుకుని డబుల్ బెడ్ రూం ఇళ్లు కేటాయించనున్నట్టు తెలిపారు.జిల్లా అధివృద్ధిలో ప్రభుత్వం, అధికారులు కలిసి పని చేయాలని సూచించారు. ప్రజల అవసరాలకు అనుగుణంగా జిల్లాలో చేపల మార్కెట్లు కొత్తగా నిర్మించే ఆలోచన ఉందని మంత్రి పొన్నం వివరించారు. అవసరమైతే ప్రతి మండలంలో ఒక చేపల మార్కెట్‌ను ఏర్పాటు చేస్తామని పేర్కొన్నారు. ఈ మేరకు ప్రణాళికలు సిద్ధం చేయాలని అధికారులకు మంత్రి పొన్నం ఆదేశించారు.

# దివ్యాంగులకు ప్రత్యేక సదరమ్ క్యాంపులు

**పిసిడబ్ల్యూ న్యూస్/హనుమకొండ జిల్లా స్టాపర్:** హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ ఆదేశాల మేరకు హనుమకొండ జిల్లా లోని కొత్త, రి-అస్సెస్స్ మెంట్ (సర్టిఫికేట్ గడువు ముగిసిన వారు) దివ్యాంగులకు ప్రత్యేక సదరమ్ క్యాంపులు ప్రాంతీయ నేత్ర వైద్యశాల (ఆర్ ఈ హెచ్), వరంగల్ మెడికల్ బోర్డు గవర్నమెంట్ మెటర్నిటీ హాస్పిటల్, ఉర్సు కరీమాబాద్ మెడికల్ బోర్డుల ద్వారా (3) రోజులు నిర్వహించబడునని జిల్లా గ్రామీణాభివృద్ధి అధికారి,జిల్లా గ్రామీణాభివృద్ధి విడుదల చేసిన ఒక ప్రకటనలో తెలిపారు. సంస్థ కంటి చూపు కోల్పోయిన దివ్యాంగులు ప్రాంతీయ నేత్ర వైద్యశాల, వరంగల్ మెడికల్ బోర్డునందు తేది.01.02.2024 నుండి 03.02.2024 (3) రోజులు నిర్వహించు క్యాంపునకు సంబంధించి మీ సేవా స్లాట్ బుక్ చేసుకొనుటకు తేది. 25.01.2024 మద్యాహ్నం 02:00 గంటలకు స్లాట్లు విడుదల చేయబడును. స్లాట్ బుక్ చేసుకున్న దివ్యాంగులు తమకు కేటాయించబడిన తేదీలలో మాత్రమే ప్రాంతీయ నేత్ర వైద్యశాల వరంగల్ నందు వైద్య పరీక్షలకు హాజరు కాగలరని, 2. శారీరక, వినికిడి, మానసిక, వికలత్వం కలిగిన దివ్యాంగులు మీ సేవా ద్వారా గవర్నమెంట్ మెటర్నిటీ హాస్పిటల్, ఉర్సు కరీమాబాద్ మెడికల్ బోర్డునందు తేది.05.02.2024 నుండి 07.02.2024 (3) రోజులు నిర్వహించే క్యాంపు తేది 25.01.2024 మద్యాహ్నం 02:00 గంటలకు స్లాట్లు విడుదల చేయబడును. స్లాట్ బుక్ చేసుకున్న దివ్యాంగులు తమకు కేటాయించబడిన తేదీలలో హనుమకొండ కొత్త బస్టాండు ప్రక్కన గల ఇండోర్ స్టేడియంనందు హాజరు కాగలరని, మీ సేవాలో స్లాట్ బుక్ చేసుకొనుటకు ఆధార్ కార్డు, పాస్ పోర్టు సైజు ఫోటో, వికలత్వమునకు సంబంధిత మెడికల్ రిపోర్టులు (ఎక్స్ రే) చూపించి స్లాట్ బుక్ చేసుకొని, స్లాట్ బుక్ అయిన తేదీలలో పైన చూపిన ప్రదేశాలలో మాత్రమే హాజరు అయ్యి.. ఈ సదవకాశాన్ని వినియోగించుకోగలరని, సదరమ్ క్యాంపునకు ఇదివరకు హాజరై అనర్హులుగా సర్టిఫికేటు పొందిన వారు ఈ క్యాంపు నందు హాజరు కాకూడదని ఒక ప్రకటనలో తెలిపారు.

## గొల్ల కురుమలు రాజకీయంగా ఎదగాలి: కార్పొరేటర్ జక్కుల




**పిసిడబ్ల్యూ న్యూస్/హనుమకొండ జిల్లా స్టాపర్:** గొల్ల కురుమలు రాజకీయ, ఆర్థిక, సామాజికంగా ఎదగాలని 62వ డివిజన్ కార్పొరేటర్ జక్కుల రవీందర్ యాదవ్ అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా కాజీపేట లోని గొర్రెలు, మేకల పెంపకం దారుల సంఘం క్యాలెండర్ ఆవిష్కరణకు ముఖ్య అతిథులుగా హాజరై క్యాలెండర్ ఆవిష్కరించిన అనంతరం జక్కుల రవీందర్ యాదవ్ మాట్లాడుతూ.. గొల్ల కురుమలు గొర్రెలు, మేకల కుటుంబాలు పెంపకం వృత్తి పై ఆధారపడి జీవిస్తున్నారని,గొర్ల పెంపకం నమ్ముకుని తన జీవితాన్ని కుటుంబాలకు దూరంగా ఉంటూ కొనసాగిస్తున్నారని, ఈ వృత్తిని ఆధునికరించి అభివృద్ధి చేయాలని చదువుకున్న యువతీ యువకులకు ఉద్యోగ అవకాశాలు కల్పించాలని దీనికోసం ప్రభుత్వాల కృషి చేయాలని అన్నారు. అదే విధంగాసంఘం జిల్లా కార్యదర్శి కాడబోయిన లింగయ్య మాట్లాడుతూ.. గొల్ల కురుమ వృత్తిలో చదువుకున్న యువతీ యువకులకు 70% సబ్సిడీతో గొర్ల ఫామ్స్ కేటాయించాలని,50 సంవత్సరాలు దాటిన గొల్ల కురుమలకు ప్రతినెల రూ.5000 రూపాయలు పెన్షన్ ఇవ్వాలి. చనిపోయిన గొర్లు మేకలకు ఇన్సూరెన్స్ సౌకర్యం కల్పించాలి. ప్రమాదవశాత్తు చనిపోయిన గొర్ల కాపరులకు 10 లక్షల ఎక్స్ గ్రేషియో ఇవ్వాలని.ఖాళీగా ఉన్న పశువైద్య పోస్టులను భర్తీ చేయాలని డిమాండ్ చేశారు.గొర్ల పంపిణీ పథకాన్ని నగదు బదిలీ ద్వారా ప్రారంభించి పంపిణీ చేయాలని ప్రభుత్వాన్ని కోరారు. ప్రైమరీ సొసైటీ ఎన్నికలు గతం లాగానే పశుసంవర్ధక శాఖ డాక్టర్ సమీక్షంలోనే ఎన్నికలు జరగాలని డిమాండ్ చేశారు. లేకుంటే భవిష్యత్తులో ఆందోళనకు దిగుతామని హెచ్చరించారు. ఈ కార్యక్రమం లో మాజీ జిల్లా కార్యదర్శి ఉప్పెనపల్లి నాగేశ్వరరావు, మండల కార్యదర్శి దాసరి శ్రీకాంత్, జక్కుల మల్లేశం, జయవర్ధన్, పంకర్ల కుమారస్వామి, వినయ్ కుమార్, శ్రీనివాస్, తదితరులు పాల్గొన్నారు.

# బీజేవైఎం ఆధ్వర్యంలో జాతీయ ఓటరు దినోత్సవం



**పిసిడబ్ల్యూ న్యూస్/పరకాల:** మరింత మంది యువ ఓటర్లను రాజకీయ ప్రక్రియలో పాల్గొనేలా ప్రోత్సహించేందుకు, భారత ప్రభుత్వం ప్రతి సంవత్సరం జనవరి 25ని "జాతీయ ఓటర్ల దినోత్సవం"గా జరుపుకోవాలని నిర్ణయించింది. దానిని పురస్కరించుకొని పరకాల పట్టణం లోని వాగ్దేవి డిగ్రీ కళాశాలలో బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి ఎరుకల దివాకర్ ఆధ్వర్యంలో గురువారం భారత ప్రధాని నరేంద్ర మోడీ యువతకు స్ఫూర్తి నింపేందుకు తన ప్రసంగాన్ని ఎల్ఇడి స్క్రీన్ పై విద్యార్థులకు చూపెట్టడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ భారత ఎన్నికల సంఘం వ్యవస్థాపక దినోత్సవాన్ని పురస్కరించుకుని 25 జనవరి 2011 నుండి ఈ కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. రాజకీయాల్లోకి యువత స్వచ్ఛందంగా రావాలని, వారు ఓటరు శాతం పెంచేందుకు ఈ కార్యక్రమం దోహదపడుతుందని అన్నారు. ప్రతి ఒక్క యువత ప్రత్యక్ష రాజకీయాల్లో పాల్గొని దేశానికి ఉపయోగపడే నాయకున్ని ఎన్నుకోవాలని పిలుపునిచ్చారు. రాష్ట్ర కార్యవర్గ సభ్యులు డాక్టర్ పెసరు విజయ చందర్ రెడ్డి, డాక్టర్ సిరంగి సంతోష్ కుమార్ ,పరకాల కంటెస్టెడ్ ఎమ్మెల్యే అభ్యర్థి డాక్టర్ పగడాల ఖాళీ ప్రసాద్ రావు ,రాష్ట్ర నాయకులు దేవు నూరి మేఘనాథ్ ,జిల్లా ప్రధాన కార్యదర్శి ఆర్ పి జయంతిలాల్ ,పగడాల రాజకుమార్ ,అధ్యక్షులు మార్త బిక్షపతి , ఉపాధ్యక్షులు సంగ పురుషోత్తం నగెల్లి రంజిత్ ఇరుసడ్ల సదానందం ,కార్యదర్శులు గాజుల నిరంజన్ కుక్కల విజయ్ కౌన్సిలర్ బెజ్జంకి పూర్ణ చారి, మాజీ చైర్మెన్ మార్త రాజబద్రాయా ,సీనియర్ నాయకులు దుబాస్ వెంకటస్వామి ,పిట్ట వీరస్వామి ,దార్న నారాయణదాసు ,పిట్ట కిషోర్ మెంతుల సురేష్ ,సుమంత్ ,చెరుపల్లి సునీల్ తడక విక్రమ్ గౌడ్ , గునిగంటి రఘుపతి గౌడ్ ,కృష్ణ బండారు కృష్ణ తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్‌కి వెంకట రమేష్ గౌడ్ రాజీనామా..



**పిసిడబ్ల్యూ న్యూస్/హనుమకొండ జిల్లా స్టాపర్:** గ్రేటర్ వరంగల్ 56వ డివిజన్ గోపాలపురానికి చెందిన కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు రావుల వెంకట రమేష్ గౌడ్ కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు ఒక ప్రకటనలో తెలిపారు పార్టీ కోసం గత ఆరు నెలలుగా కష్టపడ్డ తనకు పార్టీలో తగిన గుర్తింపు, గౌరవం లభించడం లేదని మనస్థాపనతో కాంగ్రెస్ పార్టీకి రాజీనామా చేస్తున్నట్లు తెలిపారు నన్ను నమ్ముకున్న గోపాలపురం ప్రజలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తల కష్టసుఖాల్లో పాలు పంచుకోవడం కోసం ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉంటానని, గోపాలపురం ప్రజలు, పార్టీ కార్యకర్తలు నా బాధను అర్థం చేసుకుంటారని ఆశిస్తున్నానను ఒక ప్రకటనలో పేర్కొన్నారు.

# గణతంత్ర దినోత్సవ ఏర్పాట్లను పరిశీలించిన ఉన్నత అధికారులు



**పిసిడబ్ల్యూ న్యూస్/హనుమకొండ జిల్లా స్టాపర్:** గణతంత్ర దినోత్సవ వేడుకలను పురస్కరించుకొని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా, హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అడిషనల్ కలెక్టర్ మహేందర్ జీ సంబంధిత అధికారులతో కలిసి నేడు పోలీస్ పరేడ్ గ్రౌండ్స్ లో నిర్వహించే గణతంత్ర దినోత్సవ వేడుకల ఏర్పాట్లను గురువారం పరిశీలించారు.

## హెల్మెట్ రక్షణ కవచం: ఎస్సై కొంక అశోక్




**పిసిడబ్ల్యూ న్యూస్/దామెర ప్రతినిధి :** ద్విచక్రవాహనంపై ప్రయాణం చేసేటప్పుడు ప్రతి ఒక్కరూ హెల్మెట్ ధరించాలని ఎస్సై కొంక అశోక్ అన్నారు. ఎస్ ఫోర్ ఎస్ సెక్యూరిటీ ఎండి బి. రంజిత్ కుమార్ సౌజన్యంతో గ్రామ సిబ్బందికి పోలీస్ స్టేషన్ లో గురువారం ఎస్సై హెల్మెట్లను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా ఎస్సై అశోక్ మాట్లాడుతూ రోడ్డు ప్రమాదాల్లో ప్రాణాపాయం నుండి బయటపడేందుకు హెల్మెట్ ఏ విధంగా ఉపయోగపడుతుందో వారికి వివరించారు. ఇంటి నుండి బయటకు వెళ్ళేటప్పుడు తమ కుటుంబ సభ్యులను ఖచ్చితంగా గుర్తు చేసుకోవాలన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ ఫోర్ ఎస్ సెక్యూరిటీ సిబ్బంది పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు.

# బూత్ లెవెల్ సమావేశానికి తరలిన కాంగ్రెస్ వారియర్స్

**పిసిడబ్ల్యూ న్యూస్/దామెర ప్రతినిధి:** సీఎం రేవంత్ రెడ్డి ఆధ్వర్యంలో హైదరాబాదులోని ఎల్బీ స్టేడియంలో గురువారం కాంగ్రెస్ పార్టీ రాష్ట్రస్థాయి బూత్ లెవెల్ అధ్యక్షుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి కాంగ్రెస్ పార్టీ జాతీయ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే ముఖ్య అతిథిగా హాజరుకానున్నారు. ఈ నేపథ్యంలో హనుమకొండ జిల్లా పరకాల నియోజకవర్గ ఎమ్మెల్యే రేవూరి ప్రకాష్ రెడ్డి ఆదేశాల మేరకు మండల పార్టీ అధ్యక్షుడు మన్నెం ప్రకాష్ రెడ్డి ఆధ్వర్యంలో కాంగ్రెస్ నాయకులు అధిక సంఖ్యలో తరలి వెళ్లారు. ముందుగా ఆయన కొబ్బరికాయ కొట్టి జెండా ఊపి బస్సును ప్రారంభించారు. ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ పోలేపాక శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి బిక్షపతి, సీనియర్ నాయకులు దామెర శంకర్, సదిరం పోషయ్య, ఎస్సీ సెల్ ఉపాధ్యక్షులు కిన్నెర కోటి, మండల యూత్ అధ్యక్షుడు నల్ల సుధాకర్, దుర్గంపేట మాజీ సర్పంచ్ కూనమల్ల రవీందర్, నాయకులు పుచ్చకాయల లింగారెడ్డి, తోట కుమార్, వివిధ గ్రామాలకు చెందిన గ్రామ పార్టీ అధ్యక్షులు రాసమల్ల కిరణ్, పోలేపాక బిక్షపతి, దండు విజేందర్, నల్ల రాజు, దామెర కృష్ణ, కూనమల్ల దశరథంలు పాల్గొన్నారు.



## చలో హైదరాబాద్..కాంగ్రెస్ బూత్ లెవెల్ ఏజెంట్ల సమావేశం



**పిసిడబ్ల్యూ న్యూస్/శాయంపేట ప్రతినిధి:**తెలంగాణ రాష్ట్ర ముఖ్య మంత్రి వర్యులు ఏనుముల రేవంత్ రెడ్డి పిలుపు మేరకు రాష్ట్ర స్థాయి కాంగ్రెస్ పార్టీ 'బూత్ లెవెల్ ఏజెంట్స్' సమావేశానికి భూపాలపల్లి శాసనసభ్యులు గండ్ర సత్యనారాయణ రావు ఆదేశాల మేరకు హైదరాబాద్‌లోని ఎల్బీ స్టేడియంలో జరగబోయే సమావేశానికి శాయంపేట మండల కేంద్రం లో కాంగ్రెస్ పార్టీ వివిధ గ్రామాల బూత్ లెవెల్ ఏజెంట్స్, గ్రామల అధ్యక్షులు,మండల కాంగ్రెస్ పార్టీ నాయకుల తో కలిసి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు దూదిపాల బుచ్చిరెడ్డి, మాట్లాడుతూ ఎల్బీ స్టేడియంలో జరిగే సమావేశంలో జాతీయ అధ్యక్షులు మల్లికార్జున్ ఖర్గే పాల్గొననున్నారు కావున అసెంబ్లీ ఎన్నికల్లో బూత్ లెవెల్ ఎజెంట్స్ క్రియాశీలకంగా పని చేయడం రాష్ట్రంలో పార్టీని గెలిపించడంలో కీలక భూమిక పోషిచడం ఈ నేపథ్యంలో పార్లమెంటు ఎన్నికలకు అనుసరించాల్సిన విధానాలపై, కాంగ్రెస్ పార్టీ హామీలు,ప్రభుత్వ పథకాల అమలు తీరును ప్రజల్లోకి తీసుకెళ్లేందుకు సంబంధించి ఏఐసీసీ అధ్యక్షులు మల్లికార్జున ఖర్గే శ్రేణులకు పలు సూచనలు చేయనున్నారు. ఈ నేపథ్యంలో అసెంబ్లీ ఎన్నికల్లో క్రియాశీలకంగా పనిచేసి పార్టీ గెలుపుకు కృషి చేసిన బూత్ లెవెల్ ఎజెంట్స్ అందరూ సమావేశానికి హాజరు కావడం చాలా సంతోషకరం అని అన్నారు. కాంగ్రెస్ పార్టీ మండల నాయకుని మండలలో నీ గ్రామాల అధ్యక్షులు ముఖ్య నాయకులు గ్రామాల అధ్యక్షులు బూత్ ఎజెంట్స్,సీనియర్ నాయకులు పాల్గొన్నారు.

## మాజీ ఎమ్మెల్యే వేంనరేందర్ రెడ్డిని కలిసిన టీపీసీసీ రాష్ట్ర ఆదివాసి గిరిజన వైస్ చైర్మెన్



**పిసిడబ్ల్యూన్యూస్/కురవి:** తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ప్రభుత్వ వ్యవహారాల సలహాదారులుగా నియామకం అయిన మహబూబాబాద్ జిల్లా ముద్దుబిడ్డ మాజీ ఎమ్మెల్యే వేం నరేందర్ రెడ్డి ని హైదరాబాద్ లోని వారి నివాసంలో కలిసి పూల బోకే అందజేసి శాలువాతో సత్కరించి శుభాకాంక్షలు తెలిపిన టీపీసీసీ రాష్ట్ర ఆదివాసి గిరిజన వైస్ చైర్మన్ మాలోత్ నెహ్రూ నాయక్.

## 20 లక్షలతో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయితీ ఏర్పాటుకు కృషి



**పిసిడబ్ల్యూ ప్రతినిధి/నర్సాపూర్:** మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గ ఎమ్మెల్యే వాకిటి సునితాలక్ష్మారెడ్డి మెదక్ జిల్లా పరిషత్ చైర్ పర్సన్ హేమలత శేఖర్ గౌడ్ తో కలిసి వెల్దుర్తి కుకునూరు గ్రామంలో 20 లక్షలతో నూతనంగా నిర్మించిన గ్రామ పంచాయితీ భవన కార్యాలయాన్ని ప్రారంభించడం జరిగింది. పంచాయతీ రాజ్ డిప్యూటీ ఇఇ రాధిక లక్ష్మి, జెడ్పీటీసీ రమేష్ గౌడ్, ప్యాక్స్ చైర్మన్ అనంత రెడ్డి,స్థానిక ఎంపీపీ స్వరూప నరేందర్ రెడ్డి, ఎంపిడివో, అధికారులు మరియు గ్రామ పంచాయితీ పాలక వర్గంలు పాల్గొన్నారు.


## పరామర్శ

**పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి/గంగాధర:** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం చొప్పదండి మండలం కొలిమికుంట గ్రామానికి చెందిన టిపిసిసి ప్రధాన కార్యదర్శి సత్తు మల్లేష్ తండ్రి గారైనా సత్తు నరసయ్య మృతి చెందగా వారి భౌతికాయాన్ని సందర్శించి, కుటుంబ సభ్యులను పరామర్శించిన చొప్పదండి నియోజకవర్గ శాసనసభ్యులు మేడిపల్లి సత్యం మరియు కార్యకర్తలు పాల్గొన్నారు.



# ఓటుతోనే ప్రజాస్వామ్య మనుగడ

### - హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్








**పిసిడబ్ల్యూ న్యూస్/హనుమకొండ జిల్లా స్టాపర్:**ఓటుతోనే ప్రజాస్వామ్య మనుగడ ఆధారపడి ఉంటుందని, ఓటు గలిగిన ప్రతి ఒక్కరు ఓటు హక్కు ను వినియోగించుకోవాలని హనుమకొండ జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ అన్నారు. గురువారం హనుమకొండ జిల్లా కలెక్టరేట్ లోని కాన్ఫరెన్స్ హాల్ లో 14వ జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా భారత ఎన్నికల సంఘం ప్రధాన కమిషనర్ రాజీవ్ కుమార్ ఓటు, ఓటు ప్రాముఖ్యత ను తెలిపే వీడియో సందేశాన్ని ప్రదర్శించారు. ప్రతి ఎన్నికల్లో తాము తప్పకుండా ఓటును వేస్తామని విద్యార్థులు, అధికారులు, వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు ప్రతిజ్ఞ చేశారు. అనంతరం కలెక్టర్ సిక్తా పట్నాయక్ మాట్లాడుతూ ఓటు అనేది ఎంతో ప్రాముఖ్యమైనదని, హక్కు అయిన ఓటును కలిగిన ప్రతి ఒక్కరూ ఎన్నికల్లో తప్పకుండా ఓటు వేయాలన్నారు. ఎన్నికల్లో ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. ఓటు లేనివారు, 18 ఏళ్ళు నిండిన విద్యార్థులు సహా ప్రతి ఒక్కరూ ఓటు నమోదు కోసం దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. ఓటు నమోదుకు ఎక్కువ సంఖ్యలో దరఖాస్తు చేసుకునేలా ప్రతి ఒక్కరు కృషి చేయాలన్నారు. రాబోయే ఎన్నికల్లో ఓటింగ్ శాతం పెరగాలన్నారు. గత శాసన సభ ఎన్నికల్లో అధికారులు సమన్వయంతో ఎన్నికలను విజయవంతంగా నిర్వహించడంలో కీలకంగా పనిచేశారని, రానున్న ఎన్నికల్లో కూడా అదేవిధంగా సమన్వయంతో విజయవంతానికి కృషి చేయాలన్నారు. గత శాసనసభ ఎన్నికల్లో జిల్లాలోని వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో ఓటింగ్ శాతం తగ్గిందని అన్నారు. ఓటింగ్ శాతం తగ్గడం నిరాశ కలిగించే విషయమని అన్నారు . ఏయే పోలింగ్ కేంద్రాల్లో ఎందుకు పోలింగ్ శాతం తగ్గిందనే కారణాలను విశ్లేషిస్తున్నట్లు తెలిపారు . వరంగల్ పశ్చిమ నియోజకవర్గంలో ప్రయోగాత్మకంగా ఓటరు కార్డు తో ఆధార్ కార్డును అనుసంధానం చేసే ప్రక్రియ 65 శాతం పూర్తయ్యిందని అన్నారు. జిల్లాలో ఓటింగ్ శాతాన్ని పెంచేందుకు స్వీప్ ఆధ్వర్యంలో కార్యక్రమాలను నిర్వహిస్తున్నట్లు తెలిపారు. 14వ జాతీయ ఓటర్ల దినోత్సవ శుభాకాంక్షలను కలెక్టర్ సిక్తా పట్నాయక్ తెలియజేశారు. ఈ సందర్భంగా అదనపు కలెక్టర్ రాధిక గుప్తా మాట్లాడుతూ విలువైన ఓటును హక్కు కలిగిన ప్రతి ఒక్కరు బాధ్యతగా ఎన్నికల్లో ఓటును వేయాలన్నారు. ఓటు అనేది ఎంతో ప్రాముఖ్యమైనదని పేర్కొన్నారు. అదనపు కలెక్టర్ మహేందర్ జీ మాట్లాడుతూ ఓటు హక్కును కలిగిన ప్రతి ఒక్కరు గర్వపడే విషయమని అన్నారు. ప్రజాస్వామ్యానికి ఓటు అనేది వెన్నెముక అని తెలిపారు. ఓటును హక్కుగా కలిగి ఉన్నామని, ఓటు వేసేటప్పుడు నిర్భయంగా, నిస్పాక్షపాతంగా వేయాలన్నారు. ఈ సందర్భంగా హాజరైన వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు తమ తమ అభిప్రాయాలను వెల్లడించారు. స్వీప్ కార్యక్రమాలలో భాగంగా బుధవారం నిర్వహించిన వాల్ పెయింటింగ్ పోటీల్లో పలువురు విద్యార్థులు వేసిన చిత్రాలలో ఉత్తమంగా నిలిచిన చిత్రాలకు ఈ సందర్భంగా బహుమతులు అందజేశారు. ప్రథమ బహుమతి కింద టీఎస్డబ్ల్యూఆర్ఎస్(జి) విద్యార్థునులైన డి. మహతి, సిహెచ్. శ్రీజ, ఎన్. సౌందర్య, ఎ. సుస్మిత బృందం పదివేల రూపాయలను, ద్వితీయ బహుమతి కింద కిట్స్ కళాశాలకు చెందిన విద్యార్థులు ఎం. హర్షిత, సిహెచ్. బ్రాహ్మణి, త్రిదశ్రీ బృందం నాలుగు వేల రూపాయలను, అదేవిధంగా ఆర్ట్స్ అండ్ సైన్స్ కళాశాల విద్యార్థులు ఆర్. చిత్రబాను, ఎం. అక్షయ, టి శ్రావణి, డి. శ్రావణ్, కే.మయూరి, హిమద్విత బృందం నాలుగు వేల రూపాయల నగదు, తృతీయ బహుమతి కింద ప్రభుత్వ పాలిటెక్నిక్ (బాలికల )కళాశాల విద్యార్థులు వనపర్తి అచల, జి. పావని 2500 రూపాయలు, ప్రభుత్వ పాలిటెక్నిక్ బాలికల కళాశాల విద్యార్థులు ఎ.శ్రావ్య, జె. అఖిల రాణి లకు 2500 రూపాయల నగదును, ప్రశంసా పత్రాలను కలెక్టర్, అదనపు కలెక్టర్లు అందజేశారు. ఈ సందర్భంగా బహుమతులు అందుకున్న విద్యార్థులను కలెక్టర్ అభినందించారు. సీనియర్ ఓటర్లను శాలువాలతో ఘనంగా సన్మానించారు. జాతీయ ఓటర్ల దినోత్సవాన్ని పురస్కరించుకుని సిగ్నేచర్ క్యాంపెయిన్ ను నిర్వహించగా కలెక్టర్, అదనపు కలెక్టర్లు, అధికారులు, విద్యాంస్థలు, తదితరులు సంతకాలు చేశారు. ఈ కార్యక్రమంలో ట్రైనీ కలెక్టర్ శ్రద్ధా శుక్లా, డిఆర్ఓ వై.వి. గణేష్, ఆర్డిఓ రమేష్, డిఆర్డిఓ శ్రీనివాస్ కుమార్, డీఈవో అబ్దుల్ హై, ఇతర అధికారులతో పాటు వివిధ రాజకీయ పార్టీల ప్రతినిధులు ఇ. వి. శ్రీనివాసరావు, రావు అమరేందర్ రెడ్డి, ప్రభాకర్ రెడ్డి, శ్యాంసుందర్, రంజిత్, లక్ష్మణ్, నేహాల్, ప్రవీణ్, మణి పాల్గొన్నారు.

## ప్రజా సమస్యలపై పోరాటం కొనసాగుతుంది..

### - బిఆర్ఎస్ పార్టీ శ్రేణులను కంటికి రెప్పలా కాపాడుకుంటాం -అన్నివేళలా అందుబాటులో.. ఉంటా - బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు,మాజీ ఎమ్మెల్యే అరూరి రమేష్







**పిసిడబ్ల్యూ న్యూస్/వరంగల్:** ప్రజలకు ఇచ్చిన హామీలు, నెరవేర్చే వరకు పోరాటం కొనసాగిస్తానని బిఆర్ఎస్ పార్టీ వరంగల్ జిల్లా అధ్యక్షులు,మాజీ ఎమ్మెల్యేఅరూరి రమేష్ అన్నారు. గురువారం గ్రేటర్ వరంగల్‌లో హంటర్ రోడ్డు పార్టీ కార్యాలయంలో 44, 45 వ డివిజన్ ల ప్రజా ప్రతినిధులు, నాయకులు, కార్యకర్తలతో సమీక్ష సమావేశంలో నిర్వహించారు. సమావేశానికి ముఖ్య అతిథిగా మాజీ ఎమ్మెల్యే ఆరూరి రమేష్ పాల్గొని మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రాన్ని సాధించుకొని గత రెండు పర్యాయలు రాష్ట్ర అభివృద్ధి, ప్రజా సంక్షేమమే ధ్యేయంగా బిఆర్ఎస్ ప్రభుత్వం పాలన సాగించిందని రాజకీయాలలో గెలుపోటములు సహజం అని తెలిపారు. అధికారంలో లేకపోయినా ప్రజా సమస్యల పట్ల పోరాటం కొనసాగిస్తామని వెల్లడించారు. వర్ధన్నపేట నియోజకవర్గంలో అభివృద్ధి, సంక్షేమాన్ని కొనసాగేలా చూస్తామని పేర్కొన్నారు. వర్ధన్నపేట బిఆర్ఎస్ పార్టీ కుటుంబ సభ్యులు ఎవరూ బాధ పడవద్దు, అధైర్యపడొద్దని కోరారు. పార్టీ నాయకులను, కార్యకర్తలను కంటికి రెప్పలా కాపాడుకుంటామని తెలిపారు. పదవిలో ఉన్నా లేకపోయినా నియోజకవర్గ ప్రజలకు, పార్టీ కార్యకర్తలకు ఎల్లవేళలా అందుబాటులో ఉంటానని, వారి కష్ట సుఖలలో అండగా ఉంటానని హామీ ఇచ్చారు. నియోజక వర్గంలో పార్టీ బలోపేతం చేయడమే ప్రథమ కర్తవ్యం అని రాబోయే స్థానిక సంస్థల ఎన్నికల్లో పార్టీ నాయకులను కార్యకర్తలను సర్పంచులుగా,ఎంపిటిసి లుగా గెలిపించుకునేలా కార్యచరణ రూపొందించుకొని ముందుకు వెళదాం అని, ప్రతి నిత్యం ప్రజల సమస్యలపై పోరాడుతానని త్వరలో జరిగే పార్లమెంట్ ఎన్నికల్లో గులాబీ జెండా ఎగరేద్దం అని అన్నారు. కాంగ్రెస్స్ ప్రజలకిచ్చిన హామీ లను అమలు చేయాలని నియోజకవర్గంలో జరిగే అభివృద్ధి కొనసాగించాలని అన్నారు.కార్పోరేటర్ నాగేశ్వర రావు,పాక్స్ చైర్మన్లు వనం రెడ్డి, జైపాల్ రెడ్డి,రైతు బందు అధ్యక్షులు సంపత్ రెడ్డి,నాయకులు రామచంద్ర రెడ్డి,భద్రన్న, రజినికర్ రెడ్డి,కుమారస్వామి కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## నవయువ ఓటు - నవభారత నిర్మాణానికి తోడ్పాటు

### - బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ










**పిసిడబ్ల్యూ న్యూస్/హనుమకొండ జిల్లా స్టాపర్:** జాతీయ ఓటరు దినోత్సవాన్ని పురస్కరించుకొని గురువారం దేశవ్యాప్తంగా 5000 కేంద్రాల్లో నిర్వహించిన నమో నవమతదాత సమ్మేళనం (యువ ఓటర్స్ సమ్మేళనం) లో నవయువ ఓటర్లు భారీ సంఖ్యలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో భాగంగా కొత్త ఓటర్లతో ప్రధాని నరేంద్ర మోడి వర్చువల్ గా ప్రసంగించారు. ఇందులో భాగంగా హనుమకొండ కిషన్ పుర లోనీ చైతన్య డీమ్డ్ యూనివర్సిటీ కాలేజ్ లో జరిగిన కార్యక్రమంలో బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ ముఖ్య అతిథిగా హాజరై కార్యక్రమంలో పాల్గొన్నారు. ఈ సందర్భంగా బిజెపి హనుమకొండ జిల్లా అధ్యక్షురాలు రావు పద్మ మాట్లాడుతూ.. విలువైన ఓటుతో రాబోయే 25 సంవత్సరాల దేశప్రగతికి పునాది వేయాలని, వికసిత్ భారత్ 2047 లక్ష్యంలో భాగస్వామ్యం కావాలని, సుస్థిర ప్రభుత్వానికి మద్దతుగా నిలవాలని ప్రధాని నరేంద్రమోడీ గారు యువతను కోరారు. ప్రపంచంలోనే అతిపెద్ద యువశక్తి కలిగిన దేశం భారత దేశం. జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్భంగా జాతీయ ఎన్నికల సంఘం తరుపున నూతన ఓటర్ల నమోదు కొరకు గురువారం ప్రత్యేక డ్రైవ్ నిర్వహించడం జరుగుతుందన్నారు. అర్హత ఉన్న ప్రతీ ఒక్కరు కూడా వారి వివరాలను ఓటర్ లిస్టులో నమోదు చేయించుకోవాలని,ఈ దేశ భవిష్యత్తు యువతదే కాబట్టి దేశ అభివృద్ధి లో యువతదే కీలక పాత్ర ఈ దేశాన్ని ప్రపంచంలో ముందుంచడానికి యువత ముందుండాలన్నారు.ఈ కార్యక్రమంలో చైతన్య కాలేజ్ రిజిష్టర్, బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శులు కొలను సంతోష్ రెడ్డి, దేశినీ సదానందం గౌడ్, వరంగల్ పశ్చిమ నియోజకవర్గ కన్వీనర్ కందగట్ల సత్యనారయణ, బిజెపి నాయకులు గాదె రాంబాబు, యువ మోర్చ జిల్లా అధ్యక్షులు తీగల భరత్ గౌడ్, సోషల్ మీడియా జిల్లా కో-కన్వీనర్ సుంకరి శ్రీరాం రెడ్డి, 57వ డివిజన్ అధ్యక్షులు మదుచంద్ర యాదవ్, జిల్లా నాయకులు అరణ్య రెడ్డి, యువమోర్చ జిల్లా నాయకులు వెంకటరమణ, విద్యార్థులు, తదితరులు పాల్గొన్నారు.

## 10 లక్షల బీమా పాలసీ చెక్కు అందజేత




**పిసిడబ్ల్యూ న్యూస్/మరిపెడ:** మూలమరి తండ గ్రామం మరిపెడ మండలం, మహబూబాబాద్ జిల్లా వాసి, ఇటీవల సహజంగా మరణించారు. పాలసీదారుడు ఇదివరకు తానంచర్ల బ్రాంచ్ తపాలా కార్యాలయంలో తపాలా శాఖ మూడవ పార్టీ అయినా బజాజ్ గ్రూప్ టర్మ్ లైఫ్ ఇన్సూరెన్స్ 5000/- రూపాయల ప్రీమియం తోటి పాలసీ ద్వారా పది లక్షల ప్రమాద బీమా పాలసీ చేసి ఉన్నారు. ఈ పాలసీ కు నామిని ఐనా పాలసీదారుని కుమారుడు వాంకుడోత్.వీరన్న కి పది లక్షల ప్రమాద బీమా చెక్కును యస్.వి.యల్.ఎన్ రావు, తపాల శాఖ పర్యవేక్షకులు, వరంగల్ డివిజన్ చేతుల మీదుగా అందించడం జరిగింది. ఈ కార్యక్రమంలో తపాల శాఖ తరపున యల్. సైదా నాయక్, తపాలా శాఖ సహాయ పర్యవేక్షకులు, మహబూబాబాద్, సి.హెచ్. రవీందర్, బజాజ్ మేనేజర్ తెలంగాణ సర్కిల్, డి. సంపత్ కుమార్ బ్రాంచ్ మేనేజర్, బి. సునీత మేనేజర్ ఐ.పి.పి.బి మహబూబాబాద్ మరియు సుధాకర్ యస్.పి.యం, మరిపెడ యస్.వో,బి.ప్రశాంత్ మెయిల్ వర్సెస్, మహబూబాబాద్ సబ్ డివిజన్ మరియు బి. సుమన్, బి.పి.యం. తానంచర్ల బి.వో, బి.పి.యం లు మరిపెడ ఉప తపాల కార్యాలయ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు తానంచర్ల గ్రామం తరపున టి. జగిని లాలు నాయక్, సర్పంచ్ మూలమర్రి తండా, డి. శ్వేతా ఝాన్సీ, సర్పంచ్ తానంచర్ల, జి.అనితా దేవి, ప్రధానోపాధ్యాయులు మరియు ఇతర గ్రామ పెద్దలు పాల్గొన్నారని శ్రీ యస్.వి.యల్.ఎన్ రావు, తపాలా శాఖ పర్యవేక్షకులు వరంగల్ డివిజన్ ఒక ప్రకటనలో తెలియజేసినారు.

## సొంత ఖర్చులతో మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు





**పిసిడబ్ల్యూ ప్రతినిధి/నర్సాపూర్:** మెదక్ జిల్లా నర్సాపూర్ నియోజకవర్గమైన శివంపేట మండలం మల్లుపల్లి గ్రామంలో మెదక్ జిల్లా ఆర్థిక ప్రణాళిక సభ్యులు జడ్పీటీసీ పబ్బ మహేష్ గుప్తా వారి సొంత ఖర్చులతో ఉచిత మినరల్ వాటర్ ప్లాంట్ ఏర్పాటు చేశారు ఈ వాటర్ ప్లాంట్ ను నర్సాపూర్ ఎమ్మెల్యే సునితాలక్ష్మారెడ్డి, మాజీ ఎమ్మెల్యే చిలుముల మదన్ రెడ్డి, ఆధ్వర్యంలో ప్రారంభించడం జరిగింది. ఈ కార్యక్రమంలో మల్లుపల్లి సర్పంచ్ శ్రీనివాస్ మెదక్ జిల్లా జెడ్పీ కో-ఆప్షన్ మన్సూర్, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు రాజా రమణగౌడ్, పీఏసీఎస్ చైర్మన్ వెంకటరామిరెడ్డి,గౌరి వెంకట్ రెడ్డి ,శివంపేట సర్పంచ్ పత్రాల శ్రీనివాస్ గౌడ్, బీఆర్ఎస్ సీనియర్ నాయకుడు గూడూరు యధాగౌడ్, సిలివే రు ఆంజనేయులు, మర్రి మహేందర్ రెడ్డి , నర్సింహా రెడ్డి, హన్మంత్ రెడ్డి, బీఆర్ఎస్ కే వీ జిల్లా ప్రధాన కార్యదర్శి సిలివేరు వీరేశం,సింగిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి ,మండల కో - ఆప్షన్ షేక్ లయక్, పిలుట్ల చింత స్వామి, నరసింహారెడ్డి, మండల మాజీ అధ్యక్షుడు పిట్లసత్యనారాయణ ,శివంపేట మండల యూత్ విభాగ అధ్యక్షుడు పవన్ గుప్తా మగ్దుంపూర్ సర్పంచ్ సోమ అశోక్, ఏనుగు అశోక్ రెడ్డి,అంజి రెడ్డి,జనార్ధన్ రెడ్డి, చిన్న గొట్టి ముక్కుల సర్పంచ్ చంద్రకళా శ్రీశైలం యాదవ్,పనగారి వెంకటేష్ ,కమ్మరి వెంకటేష్ , నవీన్, వార్డు సభ్యులు మల్లుపల్లి గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు

# గ్యాస్ డోర్ డెలివరీ చార్జీలు పేరుతో ఆర్థిక దోపిడీ

**- పట్టించుకోని పౌరసరఫరాల శాఖ అధికారులు - అతి పెద్ద కుంభకోణం, కాంట్రాక్టర్లు, ఏజెన్సీల పై కఠిన చర్యలు తీసుకోవాలి - డెలివరీ చార్జీల పేరుతో గ్యాస్ వినియోగదారుల నుండి అక్రమం వసూళ్ళను అరికట్టాలి**





**పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి/మంథని:** పెద్దపల్లి జిల్లా లోని గ్యాస్ డోర్ డెలివరీ చార్జీల పేరుతో గ్యాస్ వినియోగదారుల నుండి అక్రమంగా రూ.40 నుండి 50 , రూ.100 వరకు వసూలు చేస్తూ ప్రజలను ఆర్థిక దోపిడికి గురిచేస్తు లక్షలు రుపాయలు గడిస్తున్నారని ఏమాత్రం పట్టించుకోని పౌరసరఫరాల శాఖ ఉండి ఎందుకు అని ఫైట్ ఫర్ బెటర్ సొసైటీ అధ్యక్షులు మద్దెల దినేష్ తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. అనంతరం మద్దెల దినేష్ మాట్లాడుతూ.. 0-10 కిలోమీటర్ల లోపు ఉన్న ఇండ్లకు ఉచిత డెలివరీ చేయవలసిన వారు డబ్బులు వసులు చేస్తూ, ప్రజలను అయోమయానికి గురిచేస్తు, ఆర్థిక దోపిడీకి పాల్పడటం ఏమిటి అని అయిన ప్రశ్నించారు.నిబంధనల మేరకు 5 కిలోమీటర్లు దాటి 5-15 కిలోమీటర్లు దాటితే 20రూ:లు 15 కిలో మీటర్లు దాటితే 20 చార్జీ తీసుకోవాలని సూచిస్తే అవేమి పాటించకుండా మంథని లోనూ, రామగుండం ఎన్టీపీసీ కి చెందిన శ్రీమయి గ్యాస్ ఏజెన్సీ, మరియు ఇండియన్, భారత్ గ్యాస్, సంస్థల కాంట్రాక్టార్లు, డీలర్లు ఇష్టానుసారంగా 40, 50, 100 రూపాయలు తీసుకుంటూ నియమ నిబంధనలు పాటించకుండా వసూళ్లు చేస్తున్న సంబందించిన సింగరేణి, పౌరసరఫరాల శాఖ అధికారులు ఎందుకు నోరు మెదపడం లేదు అని వారికి కూడా ముడుపులు అందుతున్నాయా అని ప్రజలు ప్రశ్నించారు.గ్యాస్ సిలిండర్లు తరలించే వాహనాలు వెంట ఎలక్ట్రానిక్ కాంటా ఉండాలని, డోర్ డెలివరీ చేసేటప్పుడు విదిగా తూకం వేసి సిలిండర్ ఇవ్వాలి, మరియు వినియోగదారుడు గోదాం వచ్చి గ్యాస్ సిలిండర్ తీసుకుంటే 20? రూ: రిబేట్ ఇవ్వాలి, కానీ ఇక్కడ అలాంటివి ఏమి అమలు కావడం లేదని పేర్కొన్నారు. పెద్దపల్లి జిల్లాలో గ్యాస్ డెలివరీ పేరుతో అక్రమంగా 40రూ: నుండి 50, 100రూ: తీసుకుంటూ లక్షలు, కోట్లు గడిస్తున్నారు ఆరోపించారు.గ్యాస్ చమురు సంస్థలు ఏజెన్సీల వారీగా రవాణా చార్జీలు కలుపుకుని మొత్తం 977 రూపాయలకు సిలిండర్ సప్లై చేయాలనే నిబంధనలు ఉన్నా రూ: 1030/- ,రూ: 1100/- రవాణా చార్జీలు అంటూ గ్యాస్ ఏజెన్సీలు ఆర్థిక దోపిడీకి పాల్పడు తున్నాయని ప్రజలు వాపోతున్నారని వారు అన్నారు.ఒకసారి ఈ క్రింద లెక్క చూద్దాం!గ్యాస్ ఏజెన్సీ వారు ప్రతి రోజు 500 సిలిండర్లు డోర్ డెలివరీ చేస్తే 40 రూపాయిల చొప్పున వాసులు చేసిన రోజుకి 20,000/- రూ:లు 500ఐ40౹20,000/-అదే నెలకు అయితే 20,000ఐ306,00,000/-(ఆరు లక్షలు) రూ:లుఅదే సంవత్సరానికి అయితే 6లక్షల 12 -72లక్షలు.పై విధంగా అక్రమంగా గ్యాస్ ఏజెన్సీలు, కాంట్రాక్టర్లు, డీలర్లు కుమ్మకై ప్రజలను మోసం చేస్తూ నిలువు దోపిడీ చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. సాక్షాత్తు హెచ్ పీసిఎల్ అధికారులు కూడా ఎవరికీ డెలివరి చార్జీలు చెల్లించ వద్దు అన్నపటికి బలవంతంగా ప్రజల దగ్గర వాసూలు చేయడం హేయమైన చర్య అని పేర్కొన్నారు.ఇప్పటికైనా సంబంధించిన అధికారులు పౌరసరఫరాల, ఎన్ఫోర్స్మెంట్, టాస్ఫోర్స్ అధికారులు స్పందించి డెలివరీ చార్జీలు వసూలు చేయకుండా ప్రజలకు న్యాయం చేసే విధంగా చూడాలని డిమాండ్ చేశారు.ప్రజలరా ఆలోచించండి గ్యాస్ డెలివరీకి వచ్చినప్పుడు ఒక్క రూపాయి కూడా ఇవ్వకండి ప్రశ్నించండి,నిలదీయండి అని ప్రజలకు సూచించారు. ఇప్పటికైనా గ్యాస్ డెలివరీ చార్జీలు ఆపకపోతే ఏజెన్సీలు, గోదాంల ముందు ఆందోళనలు తప్పవని మద్దెల దినేష్ హెచ్చరించారు.

## జర్నలిస్టులకు అండగా టీయూడబ్ల్యూజే (ఐజేయు)



**పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి/టేక్మాల్:** జర్నలిస్టుల సంక్షేమం కోసం టీయూడబ్ల్యూజే (ఐజేయు) అహర్నిశలు పనిచేస్తుందని యూనియన్ సభ్యత్వ బాధ్యులు పేర్కొన్నారు. గురువారం టేక్మాల్ మండల కేంద్రంలోని ప్రెస్ క్లబ్ లో యూనియన్ సభ్యత్వ నమోదు ప్రక్రియను ప్రారంభించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ జర్నలిస్టులు ఎదుర్కొంటున్న సమస్యలపై రాజులేని పోరాటానికి కూడా సిద్ధంగా ఉన్నామని స్పష్టం చేశారు. టీయూడబ్ల్యూజే (ఐజేయు) పోరాటాల వల్లనే అనేక సహాయ సహకారాలు అందుతున్నాయన్నారు. జర్నలిస్టుల సమస్యలను పరిష్కరించడమే కాకుండా ఆపద కాలంలో ఆర్థిక సహకారాలు కూడా అందించిన ఘనత టియుడబ్ల్యూజే ( అజయు ) కే దక్కిందన్నారు. జర్నలిస్టులందరికీ ఇంటి స్థలాలు ఇప్పించే దిశగా ప్రయత్నం చేస్తామన్నారు. సభ్యత్వం ముమ్మరంగా చేపట్టి యూనియన్ బలోపేతం కోసం అందరూ సహకరించాలని కోరారు. ఈ కార్యక్రమంలో సీనియర్ జర్నలిస్టులు భాగయ్య. ఆనంద్ పాటిల్. మహేందర్ రెడ్డి.అధ్యక్షులు బోయిని యాదయ్య. టి యు డబ్ల్యూ జే (ఐ జే యు ) మెదక్ జిల్లా సంఘం అధ్యక్షులు శంకర్ దాయల్ చారి. ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షులుమేకల నాగరాజు. నియోజకవర్గ ఇన్చార్జి భూమన్న. టేక్మాల్ మండల పాత్రికేయు లు పాల్గొన్నారు.

## కీర్తి ప్రసన్నకు కేంద్ర విద్యాశాఖ, రక్షణ శాఖ మంత్రుల చేత సన్మానం





**పిసిడబ్ల్యూ న్యూస్/హనుమకొండ జిల్లా స్టాపర్:** వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండల పరిధిలో కేంద్ర విద్యా శాఖ, రక్షణ శాఖల మంత్రుల చేత సన్మానం, పదివేల బహుమానం అందుకున్న జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల విద్యార్థిని కీర్తి ప్రసన్న వీర్ గాథా 3.0 కార్యక్రమంలో దేశవ్యాప్తంగా కోటి ముప్పై ఏడు లక్షల ఎంట్రీలనుంచి 100 మంది ఎంపిక. వీర్ గాథా 3.0 కార్యక్రమంలో జాతీయ స్థాయి విన్నర్ గా నిలిచి, కేంద్ర రక్షణ శాఖ మంత్రి రాజనాథ్ సింగ్, కేంద్ర విద్యా శాఖ మంత్రి ధర్మేంద్ర ప్రధాన్ చే వరంగల్ జిల్లా చెన్నారావుపేట మండలం ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల పదవ తరగతి విద్యార్థి కాసాని కీర్తి ప్రసన్న న్యూఢిల్లీలో సన్మానం, రూ.10వేల రూపాయలు నగదు బహుమతి ప్రశంసా పత్రం అందుకుందని, ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం జయ తెలిపారు. న్యూఢిల్లీలో జరిగిన కార్యక్రమంలో విద్యార్థి కాసాని కీర్తి ప్రసన్న గైడ్ టీచర్ కె. మాధవి పాల్గొన్నారు. అదే విధంగాజనవరి 26వ తేదీన జరిగే రిపబ్లిక్ డే పరేడ్ లో కూడా వీరు ఆహ్వానితులుగా పాల్గొననున్నారని తెలిపారు. వీర్ గాథా 3.0 కార్యక్రమానికి జిల్లా రిసోర్స్ పర్సన్ గా ఉన్న పిన్నింటి బాలాజీ రావు కవితల ను అప్లోడ్ చేయడంలో సహకరించిన ఆమంచ రవికుమార్ కి హెచ్ ఎం అభినందనలు తెలిపారు.దేశవ్యాప్తంగా కోటి ముప్పై ఏడు లక్షల మంది విద్యార్థులు పాల్గొన్న ఈ కార్యక్రమంలో వంద మందిని సెలెక్ట్ చేశారు. తెలంగాణ నుండి ముగ్గురు విద్యార్థులు సెలెక్ట్ అవ్వగా అందులో ప్రభుత్వ పాఠశాల నుండి కీర్తి ప్రసన్న ఒకరే కావడం గర్వకారణమని, ఉప్పరపల్లి జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల హెచ్ఎం జయ పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో ఉప్పరపల్లి పాఠశాల నుండి ముగ్గురు విద్యార్థులు పాల్గొన్నారని, ఒకరు సూపర్ హండ్రెడ్ కు సెలెక్ట్ అయ్యారన్నారు.తెలంగాణ రాష్ట్ర విద్యా శాఖ కమీషనర్ దేవసేన,జిల్లా విద్యాశాఖాధికారి వాసంతి, వీర్ గాథా 3.0 జిల్లా నోడల్ అధికారి డాక్టర్ కట్ల శ్రీనివాస్, జిల్లా సెక్టోరియల్ అధికారులు మాలోత్ సారయ్య, కొల్లూరి ఫ్లోరెన్స్ , వాడపల్లి సుధీర్ బాబు,సుభాష్,వీర్ గాథా వరంగల్ జిల్లా రిసోర్స్ పర్సన్ పిన్నింటి బాలాజీ రావు విద్యార్థి కీర్తి ప్రసన్నకు మరియు గైడ్ టీచర్ కె మాధవికి అభినందనలు తెలిపారు.

## పగలు పాత ఇనుప సామాన్లు.. రాత్రి దొంగతనాలు

**- వరుస దొంగతనాలకు పాల్పడుతున్న ముఠా అరెస్ట్ - దొంగిలించిన సొత్తు రికవరి - వివరాలు వెల్లడించిన తొర్రూర్ డీఎస్పీ వెంకటేశ్వర బాబు**





**పిసిడబ్ల్యూ న్యూస్/మరిపెడ:** ఏడాది కాలంగా తొర్రూర్ డివిజన్ వ్యాప్తంగా ఆలయాల్లో వరుస దొంగతనాలకు పాల్పడుతున్న దొంగల ముఠాను తొర్రూర్ డివిజన్ పోలీసులు గురువారం పట్టుకున్నారు. కేసులకు సంబంధించిన వివరాలను తొర్రూర్ డీఎస్పీ వెంకటేశ్వర బాబు డీఎస్పీ కార్యాలయంలో వెల్లడించారు. నల్లగొండ జిల్లా నకిరేకల్ మండలం టీచర్స్ కాలనీకి చెందిన ఆవుల సంజీవ తండ్రి వెంకయ్య, నాగిళ్ల నాగరాజు, ఎడ్ల వెంకటమ్మ ఎడ్ల పున్నమ్మ, నాగిళ్ల దుర్గ, గోపగాని రాజమ్మ, మొండికత్తి కులానికి చెందిన వీరు కూలీ చేసుకుంటూ, అది దొరకని సమయంలో పాతఇనుప సామాన్లు సేకరించి విక్రయిస్తూ ఊరూరు తిరుగుతుంటారు. దొంగిలించిన సొత్తును కేతపల్లి మండలం చింతల పుల్లారావు పాత ఇనుప సామాను కొనుగోలు షాపునకు విక్రయించే వారని తెలిపారు. వారికి రోజుకు రూ.200, రూ.300 వస్తుండేవి. కానీ ఆ డబ్బులు వారి అవసరాలకు సరిపోయేవి కావని దీంతో సులభంగా డబ్బులు సంపాధించాలనే ఉద్దేశ్యంతో ప్లాస్టిక్ సామాన్లు, బీరుసీసాలు, వేరేందుకు వెళ్లె సమయంలో ఊళ్లలో తాళ్లం వేసి ఉన్న ఇళ్లలోని ఇత్తడి సామాన్లు, ఇనుప సామాన్లు, ఏమైనా ఉంటే వీటిని దొంగిలించుకు పోయేవారని డీఎస్పీ తెలిపారు. గతంలో పలు దొంగతనాలు చేయడంతో వీరి మీద నల్లగొండ జిల్లా, కేతిపల్లి పీఎస్ పరిధిలో, కట్టంగూరు పీఎస్ పరిధిలో, తుంగతూర్తి పీఎస్ పరిధిలో దొంగతనం కేసులు నమోదు అయి జైలుకు కూడ వెళ్లారు. మళ్లీ బయటకి వచ్చాకా అదే జిల్లాలో చేస్తే దొరికిపోతామని మహబూబాబాద్ జిల్లా దం తాలపల్లి, మరిపెడ, తొర్రూరు మండలాల వైపు దొంగతనాలకు పాల్పడ్డారు. గత ఏడాది జూన్ నుంచి తొర్రూరు మండలం మాటేడు శ్రీవేణుగోపాలస్వామి ఆలయం, పెద్దము ప్పారం వెంకటేశ్వరస్వామి ఆలయం, మరిపెడ మండలం గుండెపుడిలోని సీతారామాస్వామి ఆలయం, అమ్మాపురం సీతారామ స్వామి దేవాలయల్లో, మరిపెడ, ఎల్లంపేట గ్రామ శివారు, జమ్మికుంట తండాల్లోని 25కేవీ ట్రాన్స్ ఫార్మర్ ధ్వంసం చేసిన కాపర్ వైర్ దొంగిలించారు. దంతాలపల్లి మండలం బీరిశెట్టిగూడెం గ్రామంలోని ఓ ఇంట్లో వీరు ఆరుగురు ఒక ముఠాగా ఏర్పడి ఆటో ట్రాలీ మహేంద్రా ఆల్ఫాఫస్ టీఎస్29టీ0717లో వచ్చి పైన తెలిపిన నేరాలకు పాల్పడినట్లు డీఎస్పీ వెల్లడించారు. కాగా గురువారం ఉదయం తొర్రూరు మండలం అమ్మాపురం గ్రామంలో దొంగిలించిన ఇత్తడి దేవుడి వాహన విగ్రహాలను తీసుకెళ్తుండగా పోలీసు వారు అంబేద్కర్ సెంటర్ తొర్రూరు వద్ద వాహనాల తనిఖీలు చేస్తుండగా ముఠాను అరెస్టు చేసినట్లు తెలిపారు. వారి నుంచి 45కేజీ కాపర్ వైర్, మరిపెడ మండలం గుండెపుడిలో దొంగిలించిన గరుడ వాహనం 60కేజీలు, అశ్వవాహనం 70కేజీ, ఆంజనేయస్వామి 40కేజీలు, ఇత్తడి గొడుకు 10కేజీలు, దివిటీలు 4కేజీలు, ఇత్తడి చెంబ్బులు 4 కేజీలు వాహనాలు, తొర్రూరు మండలం అమ్మాపురం గ్రాము దేవాలయంలోని హనుమంతుడి వాహనం 40కేజీలు, అశ్వవాహనం 40 కేజీలు, నగదు రూ.60,000 ఆటో ట్రాలీ స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో సీఐ సత్యనారాయణ, ఎస్సైలు కె. జగదీష్, తహెర్ బాబా, రమేష్ పాల్గొన్నారు.

## జాతీయ ఓటర్ల దినోత్సవం




**పిసిడబ్ల్యు న్యూస్/సిరోల్:** మండలం చింతపల్లి గ్రామంలో జాతీయ ఓటర్ల దినోత్సవం సందర్బంగా పోలింగ్ స్టేషన్స్ ( 88 – 89 )లో పిడబ్ల్యుడి, కొత్త, ఓల్డెజ్ గడ్డం రాములు ముదిరాజ్ ఓటర్ల ను సన్మానం చేయడం జరిగింది ఈ కార్యక్రమంలో చింతపల్లి గ్రామ పంచాయితీ ఉపసర్పంచ్ జెర్రి పోతుల రంగన్న గౌడ్, పంచాయతీ కార్యదర్శి రమ్యాశ్రీ, బి ఎల్ఓలు జెర్రిపోతుల తార, భూక్య భద్రమ్మ,హైస్కూల్ హెచ్ ఎమ్ శంకర్ నాయక్, భానోత్ వెంకన్న నాయక్, ఉపాధ్యాయులు, విద్యార్థులు, తదితరులు ఓటర్లు పాల్గొన్నారు.


## ఎమ్మెల్సీ, ప్రో. కోదండరాం కలిసిన కాంగ్రెస్ నేత వెంకట నరసింహారెడ్డి



**పిసిడబ్ల్యూ న్యూస్/హనుమకొండ జిల్లా స్టాపర్:** గవర్నర్ తమిళ్ సై సౌందరరాజన్ గవర్నర్ కోటాలో ఎమ్మెల్సీలను నియమించారు. జన సమితి వ్యవస్థాపకుడు ప్రొఫెసర్ కోదండరాం, మీర్ అమీర్ అలీ ఖాన్ నియాకమయ్యారు. వీరిద్దరిని గవర్నర్ కోటాలో నియమిస్తూ రాజ్ భవన్ నుంచి గురువారం ఉత్తర్వులు వచ్చాయి. ఈ నేపథ్యాన్ని పురస్కరించుకొని హైదరాబాదులో ఎమ్మెల్సీ ప్రొఫెసర్ కోదండరాం ను, కాంగ్రెస్ సీనియర్ నాయకులు, కిసాన్ మోర్చా వరంగల్ ఇన్చార్జి వెంకట నరసింహారెడ్డి కలిసి పుష్పగుచ్ఛం అందజేసి, శుభాకాంక్షలు తెలియజేశారు. ఆయన వెంట పార్టీ శ్రేణులు, నాయకులు ఉన్నారు.

## రెండు రోజుల్లో నారాయణపూర్ రిజర్వాయర్‌కు ఎల్లంపల్లి నీటి విడుదల

**పిసిడబ్ల్యూ న్యూస్ ప్రతినిధి/గంగాధర:** కరీంనగర్ జిల్లా చొప్పదండి నియోజకవర్గం గంగాధర మండలంలో ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం మాట్లాడుతూ నంది మేడారం వద్ద మరమ్మత్తు పనులను పరిశీలించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యంఈఎన్సీ వెంకటేశ్వర్లు తో ఎల్లంపల్లి నీటి విడుదలపై మాట్లాడిన ఎమ్మెల్యేమరమ్మత్తు పనులు పూర్తిచేసి రెండు రోజుల్లో నీటిని విడుదల చేస్తామని ఎమ్మెల్యేకు వివరించిన ఈఎన్సీ చొప్పదండి నియోజకవర్గం లోని రైతులు వేసిన యేసంగి పంటలు ఎండిపోకుండా సకాలంలో సాగు నీరు అందించడానికి ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం చర్యలు తీసుకుంటున్నారు. గురువారం ధర్మారం మండలం నంది మేడారం వద్ద ఎల్లంపల్లి పైప్ లైన్ మరమ్మత్తు పనులను పరిశీలించారు. ఈఎన్సీ వెంకటేశ్వర్లు తో మాట్లాడి మరమ్మత్తు పనులు పూర్తి చేసి నారాయణపూర్ రిజర్వాయర్ కు ఎల్లంపల్లి నీటిని విడుదల చేయాలని కోరారు.రెండు రోజుల్లో పనులు పూర్తి చేసి నీటిని విడుదల చేస్తామని ఈఎన్సీ వెంకటేశ్వర్లు ఎమ్మెల్యేకు తెలిపారు. చొప్పదండి నియోజకవర్గం లోని రైతులు ఆందోళన చెందవద్దని, చివరి మడి వరకు సాగునీరు అందించడానికి చర్యలు తీసుకుంటున్నట్లు ఎమ్మెల్యే సత్యం తెలిపారు.ఎమ్మెల్యే వెంట చొప్పదండి మున్సిపల్ చైర్మన్ గుర్రం నీరజ భూమారెడ్డి, గంగాధర జెడ్పిటిసి పుల్కం అనురాధ నర్సయ్య, కాంగ్రెస్ పార్టీ చొప్పదండి మండల అధ్యక్షుడు ఇప్ప శ్రీనివాసరెడ్డి నాయకులు బండపల్లి యాదగిరి, మచ్చ రమేష్, మునిగాల చందు, ముద్దం తిరుపతి, కొట్టే అశోక్, గంగన్న, ముద్దం మల్లేశం, కొత్తూరి మహేష్, నిజానపురం చందు, విద్యాసాగర్, శ్రీనివాస్, విజయ్ తదితరులున్నారు.



## సీతారాంపురం గ్రామపంచాయతీ భవనం ప్రారంభోత్సవం

**- ఫలించిన మాజీ ఎమ్మెల్యే ధర్మారెడ్డి కృషి - గ్రామ పంచాయతీ పాలక మండలిని సన్మానించిన వైస్ ఎంపిపి జాకిర్ అలి**



**పిసిడబ్ల్యూ న్యూస్ /దామెర ప్రతినిధి :** మండలలో నీ సీతారాంపురం గ్రామాన్ని గ్రామపంచాయతీ గా ఏర్పాటు చేసిన ప్రస్తుత మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి నూతన గ్రామపంచాయతీ భవన నిర్మాణానికి 20 లక్షల నిధులు మంజూరు చేసి అక్టోబర్ లో శంకుస్థాపన చేసినారు. గ్రామ సర్పంచ్ తుత్తూరు శ్రీనివాస్ భవన నిర్మాణం పూర్తి చేసి ఈరోజు స్థానిక ఎంపిటిసి గండు రాము, ఉప సర్పంచ్ కావటి రవి మరియు వార్డు సభ్యుల ఆధ్వర్యంలో గ్రామ పంచాయతీ ప్రారంభహోత్సవ కార్యక్రమాన్ని ఏర్పాటు చేశారు.ఎంపిపి కాగితాల శంకర్ జడ్.పిటిసి కృష్ణమూర్తి,ముఖ్య అతిథిగా, మండల ఎంపిటిసిల ఫోరమ్ పొలం కృపాకర్ రెడ్డి, మాజీ మార్కెట్ వైస్ చైర్మన్ దాడి మల్లయ్య, మాజీ అధ్యక్షులు కమలాకర్, మాజీ సర్పంచులు తుత్తూరు ఈశ్వర్, లక్ష్మయ్య, మాజీ ఉపసర్పంచ్ సత్యం, బీఆర్ఎస్ అధ్యక్షులు చిన్న రాజు,కార్యదర్శి పెండ్లి శ్రీనివాస్,మండల ఎస్సి సెల్ అధ్యక్షులు జన్ను సాంబయ్య మైల సదానందం, తుత్తూరు రవి, భగవాన్ రెడ్డి, తదితర నాయకులు,, గ్రామపెద్దలు పాల్గొన్నారు.

## ఇళయరాజా కూతురు భవతారిణి కన్నుమూత



**పిసిడబ్ల్యూ న్యూస్/హనుమకొండ జిల్లా స్టాపర్:** ప్రముఖ సంగీత దర్శకుడు ఇళయరాజా కూతురు భవతారిణి తను సినీ నిర్మాత, మ్యూజిక్ డైరెక్టర్, సింగర్ ఈ నేపథ్యంలో గత కొంతకాలంగా క్యాన్సర్ బాధపడుతున్నారు. ఆమె కాలేయ క్యాన్సర్‌కు చికిత్స పొందేందుకు శ్రీలంకకు వెళ్లారు. ఈ క్రమంలో చికిత్స పొందుతూ భవతారిణి గురువారం సాయంత్రం 5 గంటల సమయంలో మృతి చెందారు. నేడు ఆమె మృతదేహాన్ని చెన్నైకి తీసుకురానున్నారు.

# ఆన్ లైసెన్సుడ్ రియల్ దందా!

- లక్షలార్జిస్తున్న బ్రోకర్లు!
- క్రయ విక్రయ దారుల వద్ద పర్సంటేజీ!



**పిసిడబ్ల్యూ న్యూస్/పరకాల:** పరకాల పురపాలక సంఘం పరిధిలో ఆన్ లైసెన్సుడ్ రియల్ దందా యదేచ్ఛగా కొనసాగుతుంది. ఈ క్రమంలో క్రయ విక్రయ దారుల నుంచి పర్సంటేజీ పేరా ఆ బ్రోకర్లు లక్షలాది రూపాయలు అర్జిస్తున్నారు. స్థానికంగా ఉండని వారు తమ భూమిని అమ్ముకోవాలని చూస్తే బ్రోకర్లకు సమాచారం అందిస్తే చాలు. వారు ఇరు వర్గాల వారిని కలిపి భూ అమ్మకాలను జరుపు తున్నారు. కొన్ని సందర్భాలలో అమ్మకం దారుడు అధిక చెబితే ఆ ధరకు గిట్టుబాటు కావడం లేదని అమ్మడం సాధ్యం కాదని సున్ని తంగా తిరస్కరించి వారి నుంచి అధిక పర్సంటేజ్ ని ఆశించడం ఇక్కడ గమనార్హం. తెల్లవారుజామున ఈ భూ బ్రోకర్లు బస్ స్టేషన్ చౌరస్తా సెంటర్, ఎస్బిఐ సెంటర్, అంబేద్కర్ సెంటర్లో తీష్ట వేసి ఉంటారు. సదరు భూముల క్రయ విక్రయాలలో విల్లా ప్రధాన భూమిక పోషిస్తుంటారు. పర్సంటేజ్ ఇవ్వని వారి పట్ల ఆ భూము లను అమ్ముడుపోకుండా ఈ ఆన్ లైసెన్సుడు బ్రోకర్లు అక్రమ చర్యలకు కూడా పాల్పడుతున్నారని ఆరోపణలు ఉన్నాయి. అసలు రిజిస్ట్రేషన్ కాగితాలు కలిగి ఉన్న భూ యజమాని సొంతంగా అమ్ముకునే అవకాశం లేకుండా చేస్తున్నారని పలువురు ఆక్షేపనలు వ్యక్తం చేస్తున్నారు. ప్రత్యేక అనుమతులతో దందా చేస్తే రియల్ ఎస్టేట్ వ్యాపారుల తరహాలో ఈ ఆన్ లైసెన్స్ బ్రోకర్లు పరకాలలో ల్యాండ్ మాఫియా ప్రపంచాన్ని కొనసాగిస్తున్నారు. అయినా అలాంటి బ్రోకర్ల పట్ల అధికారులు దృష్టి సారించక పోవడం గమనార్హం. దీంతో వారి దందా మూడు ప్లాట్లు ఆరు కోట్ల అన్నచందంగా కొనసాగుతుండడం గమనార్హం. ఇప్పటికైనా సంబంధిత అధికారులు, ఇంటెలిజెన్స్ అధికారులు పట్టించుకోని ఆన్ లైసెన్సుడు రియల్ ఎస్టేట్ వ్యాపారుల పై చర్యలు తీసు కోవాలని బాధిత సామాన్య ప్రజలు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు.

## గుర్తు తెలియనిమహిళను ద్విచక్ర వాహనం ఢీ : ప్రాణ ప్రాయ స్థితిలోకి మహిళ




**పిసిడబ్ల్యూ న్యూస్/ఆత్మకూరు:** ఆత్మకూరు మండల కేంద్రంలోని జాతీయ రహదారిపై గురువారం రాత్రి గుర్తుతెలియని మహిళను ద్విచక్ర వాహనం ఢీకొట్టడంతో మహిళా ప్రాణ ప్రాయ స్థితుల్లోకి పోయిందని స్థానికులు తెలిపారు. స్థానికుల కథనం ప్రకారం వివరాలు యీల ఉన్నాయి... నల్లబెల్లి మండలం దస్తగిరి పల్లె గ్రామానికి చెందిన మండేటి మాధవరెడ్డి గురువారం రోజున హనుమకొండకు పనులు నిమిత్తం వెళ్లి తిరిగి ఇంటికి వస్తుండగా మార్గమధ్యలోనైనా ఆత్మకూరు గ్రామ శివారులోకి రాగానే కాలినడకన వెళ్తున్న మహిళను వెనుక నుంచి ద్విచక్ర వాహన బలంగా ఢీకొట్టడంతో మహిళలకు తీవ్ర గాయాలు అయ్యాయి. ప్రాణాపాయ స్థితిలోకి చేరుకుంది. స్థానికులు పోలీసులకు సమాచారా అందించడంతో సీఐ రవిరాజు ఎస్ఐ ప్రసాదులు ఘటన స్థలానికి చేరుకొని ప్రమాదానికి గల కారణాలను స్థానికుల నుంచి తెలుసుకున్నారు. పోలీసులు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నారు.

## నాగరాజు కుటుంబానికి ఇంకా దాతల సహాయం




**పిసిడబ్ల్యూ న్యూస్/ములుగు జిల్లా:** ములుగు జిల్లా చల్వాయి గ్రామానికి చెందిన వేల్పుగొండ నాగరాజు మౌనిక దంపతులకు ఇద్దరు కమల పిల్లలు రామ్ లక్ష్మణ్ ఇందులో చిన్నవాడు లక్ష్మణ్ ఆడుకుంటూ కిందపడి తలకు దెబ్బ తగిలి ఆపరేషన్ చేయాల్సి వచ్చింది ఇప్పటివరకు దాతలు చేసిన సహాయంతో ఆపరేషన్ చేయడం జరిగింది. వెంటిలేషన్‌లో బాబుని అబ్జర్వేషన్ చేస్తు న్నారు ఇప్పటివరకు 4,69,427 రూపాయలు దాతల ద్వారా సేకరించిన డబ్బుతో ఆపరేషన్ చేయించి వెంటిలేషన్ పైన వైద్య ం అందించడం జరుగుతుంది ఇప్పుడు ప్రస్తుతానికి రోజు మెడి కల్ ఖర్చు ఒక రోజుకు 55 వేల వరకు అవుతుంది ఇప్పటివరకు సహాయం చేసిన దాతలకు శిరస్సు వంచి పాదాభివందనాలు చేస్తున్నారు నాగరాజు కుటుంబానికి ఇంకా దాతల సహాయం అవసరం ఉందని తెలుపుటకు చింతిస్తున్నాము దయచేసి అన్య థా భావించకుండా ఒక వ్యక్తికి జీవితాన్నిచ్చిన మీ అందరికీ ఆ కుటుంబం తరఫున ప్రత్యేక ధన్యవాదాలు అన్యదా భావించకుండా ఈ ప్రసి ప్రాణాన్ని కాపాడడం కోసం సహకరిస్తారని భావిస్తున్నాము ఈ బాబుకు ఇంతవరకు చేసిన సహాయం చాలా గొప్ప హృదయం ఉన్న మీ మంచి మనసుకు ధన్యవాదాలు వేల్పుగొండ నాగరాజు మౌనిక
ఫోన్ పే నెంబర్ 9963174160 8008994920
వేల్పుగొండ నాగరాజు స్టేట్ బ్యాంక్: 39178168893

## బస్సులో పొగలు.. ప్రయాణికుల భగభగలు

- పరకాలలో అర్ధాంతరంగా నిలిచిన బస్సు

**పిసిడబ్ల్యూ న్యూస్/పరకాల:** భూపాలపల్లి నుంచి హనుమ కొండ బయలుదేరిన బస్సు పరకాల బస్ స్టేషన్ నుంచి బయటికి రాగానే పొగలు విర జిమ్మింది. దీంతో ప్రయాణికులందరూ భయాందోళనకు గురై బస్సులో నుంచి వచ్చారు. ఈ క్రమంలో ప్రయాణికులు, బస్సు డ్రైవర్, కండక్టర్ల పట్ల ఆగ్రహం వ్యక్తం చేశారు. భూపాలపల్లి డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు నెంబర్ టీఎస్ 25 జెడ్ 0010 హనుమకొండ కు వెళ్లాల్సి ఉంది. బస్సు లో పొగలు రావడంతో డ్రైవర్ బస్సు నిలిపివేశాడు. రాత్రి సమ యం కావడంతో తమ గమ్యస్థానాలకు చేరుకోవడం ఎలా అని ఆగ్రహం వ్యక్తం చేయడం గమనార్హం. దీంతో ప్రత్యామ్నాయ చర్యలు తీసుకుంటామని సద్ది చెప్పినప్పటికి ప్రయాణికులు ససిమేరా అంటూ నిలదీతకు పాల్పడ్డారు. డ్రైవర్ బస్సును పరకాల డిపోలో మరమ్మతు చర్యలు తీసుకువెళ్లడం గమనార్హం.




## నడికూడ గ్రామ సర్పంచ్‌గా ఎన్నికైన సందర్భంగా గ్రామ ప్రజలకు కృతజ్ఞతలు

**పిసిడబ్ల్యూ న్యూస్/నడికూడ:** నడికూడ గ్రామ సర్పంచ్‌గా ఎన్నికై నేటితో అనగా ది25-01-2019 నుండి నేటి వరకు 5సంవత్సరాల పూర్తి అయిన సందర్భంగా నన్ను నమ్మి నాకోసం పనిచేసిన బిఆరెస్ కార్యకర్తలు, నాయకులు,అలాగే నన్ను సర్పంచ్ గా ఎన్నుకున్న నడికూడ గ్రామ ప్రజలకు,నడికూడ గ్రామ అభివృద్ధి కోసం నేను ఏ కార్యక్రమాని మొదలుపెట్టిన నా వెన్నంటి నడిచిన ఉప సర్పంచ్,గ్రామ పాలకవర్గానికి కృతజ్ఞతలు.అలాగే నాకు అన్ని విధాలుగా గ్రామ అభివృద్ధి కోసం నిరంతరం నన్ను ప్రోత్సహించిన మన పరకాల మాజీ ఎమ్మెల్యే చల్లా ధర్మారెడ్డి కి ప్రత్యేక అభినందనలు. అలాగే మండల పరిషత్,పంచాయతీ రాజ్ శాఖ,పోలీస్ శాఖ,రెవెన్యూశాఖ,వైద్య శాఖ,వ్యవసాయ శాఖ, గ్రామ పంచాయతీ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి,ఆశా కార్యకర్తలు,అంగన్వాడీ కార్యకర్తలు అందరి సహకారంతో ఉత్తమ సర్పంచ్ గా కలెక్టర్ అవార్డ్ ప్రదానం చేయడం జరిగింది అలాగే నాకు అన్ని రకాలుగా పై వారు అందరూ సహకరించడం వల్లనే మన నడికూడ గ్రామం అభివృద్ధిప్రధాన నడిసింది.నేను నడికూడ



గ్రామ సర్పంచ్ గా గ్రామ ప్రజలందరి కష్టసుఖాలలో అందరికి అండగా ఉండడం జరిగింది. అలాగే నడికూడ గ్రామ అభివృద్ధి కోసం నాకు నడికూడ గ్రామ ప్రజలు అందరూ కూడా కులాలకు అతీతంగా పార్టీలకు అతీతంగా నాకు సహకరించడం జరిగింది. ఈ 5 సంవత్సరాల కాలంలో నేను మీ అందరికి నా వంతు ఎలాంటి పక్షపాతం లేకుండా అందరికి సేవ చేయడం జరిగింది. నన్ను నమ్మి నన్ను సర్పంచ్ గా ఎన్నుకున్న ప్రజలకు,మన మాజీ ఎమ్మెల్యే శ్రీ చల్లా ధర్మారెడ్డి గారికి,గ్రామ పాలకవర్గానికి,మండల పరిషత్, పంచాయతీరాజ్ శాఖ,పోలీస్ శాఖ, శాఖ,రెవెన్యూశాఖ,వైద్య శాఖ,వ్యవసాయ శాఖ, గ్రామ పంచాయతీ సిబ్బంది, పంచాయతీ కార్యదర్శి , బిఆరెస్ గ్రామ నాయకులు,కార్యకర్తలకు,అంగన్వాడీ, ఆశా కార్యకర్తలు అందరికి మరొకసారి హృదయపూర్వక ధన్యవాదాలు.మీ ప్రేమాభిమానాలు ఎల్లప్పుడూ ఇలాగే ఉండాలని కోరుకుంటూ ఊర రవీందర్ రావు నడికూడ గ్రామ సర్పంచ్ ఉప సర్పంచ్, గ్రామ పాలకవర్గం

## పారిశ్రామికాభివృద్ధి కోసం సమగ్ర మెగా మాస్టర్ ప్లాన్

- 55 కిమీ మేర మూసీ రివర్ ఫ్రంట్ అభివృద్ధి
- సీఐఐ సదస్సులో రాష్ట్ర ఐటీ, పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు

**పిసిడబ్ల్యూ న్యూస్/హైదరాబాద్:** తెలంగాణను 2050 నాటికి పారిశ్రామికంగా గణనీయంగా అభివృద్ధి చేయడానికి గానూ సమగ్ర మెగా మాస్టర్ ప్లాన్ ఆవిష్కరించడానికి ప్రభుత్వం సిద్ధంగా ఉందని రాష్ట్ర, ఐటీ పరిశ్రమల శాఖ మంత్రి దుద్దిళ్ల శ్రీధర్ బాబు వెల్లడించారు. అందులో భాగంగా 55 కిలోమీటర్ల మేర మూసీ నది రివర్ ఫ్రంట్ అభివృద్ధి బాధ్యతలను హైదరాబాద్ మెట్రోపాలిటెన్ డెవలప్మెంట్ అథారిటీకి అప్పగించామని తెలిపారు. ప్రతిపాదిత రివర్ ఫ్రంట్ లో అమ్యూజ్ మెంట్ పార్కులు, జతపాతాలు, వాటర్ స్పోర్ట్స్, వీధి విక్రేత స్థలాలు, వ్యాపార కేంద్రాల వంటి వాటితో పాటు ప్రభుత్వ ప్రైవేటు భాగస్వామ్య పద్ధతిలో షాపింగ్ మాల్స్ కూడా వస్తాయని వివరించారు. ప్రముఖ పర్యాటక గమ్యస్థానంగా తీర్చిద్దాలన్న లక్ష్యంతో మూసీ రివర్ ఫ్రంట్ అభివృద్ధిని చేపడుతున్నామని




వివరించారు. దీని వల్ల స్థానికులతో పాటు పర్యాటకులకు కూడా ప్రయోజనకరంగా ఉంటుందని అభిప్రాయపడ్డారు. గురువారం నాడు సీఐఐ తెలంగాణ హైదరాబాద్ లో నిర్వహించిన మౌలిక సదుపాయాలు మరియు రియల్ ఎస్టేట్ సమ్మిట్ లో మంత్రి శ్రీధర్ బాబు పాల్గొని ప్రసంగించారు. రివర్ ఫ్రంట్ లో భాగంగా వ్యాపార కేంద్రాలు, షాపింగ్ మాల్స్ ఉండడంతో ఆర్థిక అవకాశాలు పెరుగుతాయని, పెట్టుబడులు వస్తాయని పేర్కొన్నారు. తద్వారా స్థానికులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు మెరుగవుతాయని, స్థానికులకు వ్యాపారావకాశాలు కూడా పెరుగుతాయని చెప్పారు. సాంస్కృతిక కార్యకలాపాలకు కూడా స్థలాలను కేటాయించడం వల్ల స్థానిక సంస్కతికి వైభవం వస్తుందని, వీధి విక్రేతలకు స్థలాల కేటాయింపు ద్వారా వారి జీవనోపాధికి కలుగుతుందని వివరించారు. మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్టును ప్రైవేటు భాగస్వామ్యంతో చేపట్టడం వల్ల మెరుగైన నైపుణ్యాలు, వనరులను ఉపయోగించుకోవచ్చని తెలిపారు. పర్యావరణ పరిరక్షణ కూడా తాము అత్యంత ప్రాధాన్యత ఇస్తామని, కాబట్టి ఈ ప్రాజెక్టు ద్వారా పర్యావరణానికి మంచి చేస్తుందన్నారు. పారదర్శకంగా ప్రాజెక్టును చేపట్టడానికి అన్ని వర్గాల నుంచి అభిప్రాయాలను సేకరిస్తున్నామని చెప్పారు. ఎకో ఫ్రెండ్లీ నిర్మాణం ఉంటుందన్నారు.మూసీ రివర్ ఫ్రంట్ ప్రాజెక్టు వల్ల టూరిజం, ఎంటర్ టైన్మెంట్, హాస్పిటాలిటీ రంగాల్లో ఉద్యోగ, ఉపాధి అవకాశాలు గణనీయంగా పెరుగు తాయని స్పష్టం చేశారు. సంబంధిత రంగాల్లో యువతకు నైపుణ్యా ల్లో శిక్షణ ఇవ్వడానికి పలు సంస్థలతో భాగస్వామ్యం కుదుర్చుకునే దిశగా వెళ్తున్నామని చెప్పారు. సమ్మిట్‌లో రాష్ట్ర మున్సిపల్, పట్టణా భివృద్ధి శాఖ ప్రిన్సిపల్ కార్యదర్శి దాన కిషోర్, సీఐఐ తెలంగాణ చైర్మన్ సీ శేఖర్ రెడ్డి, వైస్ చైర్మన్ సాయి డీ ప్రసాద్ పాల్గొన్నారు.

## అయోధ్య రామయ్య చిత్రలేఖన పోటీలలో విజేతలకు బహుమతులు ప్రధానం

- బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్

**పిసిడబ్ల్యూ న్యూస్/కరీంనగర్ జిల్లా:**అయోధ్య రామ మందిర ప్రాణ ప్రతిష్టపై అద్భుతమైన చిత్రాలు గీసిన విద్యార్థులకు బీజేపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, ఎంపీ బండి సంజయ్ కుమార్ బహమతులు అందజేశారు.తెలంగాణ ఆర్ట్, ఫిజికల్ అండ్ వర్క్ ఎడ్యూకేషన్ సొసైటీ (టీఏపీవెటా) ఆధ్వర్యంలో ఇటీవల సంక్రాంతి, అయోధ్య రామ మందిరం ప్రాణ ప్రతిష్టను పురుస్కరించుకుని చిత్రలేఖన పోటీలు నిర్వహించింది. ఈ పోటీలలో వందలాది మంది విద్యార్థులు ఈ పోటీలో పాల్గొన్నారు. ఈ పోటీలలో గెలుపొందిన విద్యార్థులకు బండి సంజయ్ చేతుల మీదుగా గెలుపొందిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు. పోటీలోని విజేతలకు మెమెంటో, ధ్రువీకరణ పత్రాలను అందజేశారు.

